RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక
The Voice of Telangana
Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 | సంచిక : 40 | సోమవారం 18. 5. 2026 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్ | పేజీలు : 8 | వెల: 2.00

తెలంగాణ వాణి
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

# కేంద్రమంత్రి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్ తెలంగాణ వాణి)



కంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి ఫైర్ అయ్యారు. ఇవాళ ఎల్బీనగర్ నియోజకవర్గంలో 'నా బూత్-నా భవిష్యత్తు' పేరుతో బీఎల్ఏలకు బీఆర్ఎస్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన సభలో మాట్లాడుతూ.. బండి భగీరథ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారా లేక ఆయనే లొంగిపోయాడా? అనే విషయంపై తెలంగాణ ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో సీఎం, కేంద్రమంత్రి కలిసి డ్రామాలు ఆడుతున్నారని, కేసును నీరుగార్చేందుకు కుట్రలు చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ప్రధానమంత్రి 'భేటీ బచావ్-భేటీ పడావ్' అంటాడు.. కానీ పోక్సో కేసులో కేంద్ర మంత్రి కొడుకు మీద లుక్అవుట్ నోటీసులు ఇచ్చే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ అన్నారు. గీరథ్‌పై పోక్సో కేసు బుక్ అయ్యాక.. 9 రోజులు అతడిని దాచిపెట్టింది ఎవరని కేటీఆర్ ప్రశ్నించారు. సాక్షాత్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అయి ఉండి.. చట్టాన్ని గౌరవించకుండా, నిందితుడిని కాపాడేందుకు ప్రయత్నించిన బండి సంజయ్‌ని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్, కేంద్ర మంత్రి ఇద్దరూ కలిసి ఈ కేసును పక్కదారి పట్టించేందుకు లోపాయికారీ ఒప్పందాలు చేసుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఓ బాలికకు అన్యాయం జరిగితే ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటని కామెంట్ చేశారు. సామాన్యులకు ఓ న్యాయం, అధికారంలో ఉన్నవారికి ఓ న్యాయమా.. అంటూ కేటీఆర్ మండిపడ్డారు. ఈ కేసు విషయంలో బీఆర్ఎస్ లీగల్ సెల్ ద్వారా న్యాయపోరాటం చేస్తామని, బాధితురాలికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదని ఆయన స్పష్టం చేశారు.

## తెలంగాణ రాష్ట్రంలోకి ఆలస్యంగా నైరుతి రుతుపవనాలు..!



హైదరాబాద్ తెలంగాణ వాణి)

ఈసారి తెలంగాణ లోకి నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా ప్రవేశిస్తాయని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. జూన్ మొదటి వారంలో రాష్ట్రంలోకి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. గత ఏడాదితో పోలిస్తే రుతుపవనాల రాక 4 నుంచి 5 రోజులు ఆలస్యం కానుంది. ఈ నెల 26న కేరళను తాకనున్న రుతుపవనాలు, ఆ తర్వాత సాధారణంగా 4 నుంచి 7 రోజుల్లో తెలంగాణలోకి ప్రవేశిస్తాయని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవులు బంగాళాఖాతం అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాంతాల్లో విస్తరించాయి. ఇవి మరింత ముందుకు సాగేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది.

ఇదిలావుంటే రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శనివారం అదిలాబాద్‌లో అత్యధికంగా 44.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది.



## యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం

దామరచర్ల:తెలంగాణ వాణి)

నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. పవర్ ప్లాంట్‌లోని యూనిట్-3లో భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. పరిసర ప్రాంతాల్లో దట్టంగా పొగ అలముకుంది. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలార్పేందుకు ప్రయత్నిస్తున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగినట్టు సమాచారం.

## మొయినాబాద్ జంట హత్యల కేసు.. నిందితురాలు ఆత్మహత్యాయత్నం

హైదరాబాద్ తెలంగాణ వాణి)

మొయినాబాద్ జంట హత్యల కేసులో ప్రధాన నిందితురాలు కరీమాబేగం ఆత్మహత్యాయత్నం ఘటన కలకలం రేపింది. ఆబేదాబేగం, మహబూబాబీ.. తాండూరు పట్టణం ఇందిరమ్మ కాలనీలో ఉండే దంపతులు కరీమాబేగం, రెహమాన్, వీరి బంధువు నయీంకు వేర్వేరుగా కొంత డబ్బు అప్పుగా ఇచ్చారు. చాలారోజులు అవడంతో డబ్బులు తిరిగివ్వాలని వారిపై మహిళలిద్దరూ ఒత్తిడి తెచ్చారు. దీంతో వారిని చంపేయాలని కరీమాబేగం, రెహమాన్, నయీం పథకం వేశారు. డబ్బు ఇస్తామని నమ్మించి ముందుగా మహబూబాబీని మొయినాబాద్ సమీపంలోని తోల్కట్ట ఫాంహౌస్ వద్దకు తీసుకెళ్లి గొంతు నులిమి హత్య చేసి, అక్కడే గొయ్యి తీసి మృతదేహాన్ని పూడ్చిపెట్టారు. ఆ తరువాత ఆబేదాబేగంను కూడా అక్కడికే తీసుకెళ్లి అదేరీతిలో హత్య చేసి పాతిపెట్టారు. ఈ కేసులో కరీమాబేగంను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఆదివారం కరణ్‌కోట్ పీఎస్‌లో విచారిస్తుండగా.. బాత్రూమ్‌కు వెళ్లిన ఆమె ఫినాయిల్ తాగి ఆత్మహత్యకు యత్నించారు. హుటాహుటిన ఆమెను చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు.




## తెలంగాణ ఈఏపీసెట్ ఫలితాలు విడుదల.

హైదరాబాద్ తెలంగాణ వాణి)

తెలంగాణ ఈఏపీసెట్ (ఇంజినీరింగ్, అగ్రికల్చర్-ఫార్మసీ) ఫలితాలు విడుదలయ్యాయి. జేఎన్‌టీయూ-హెచ్‌లో ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.బాలకృష్ణారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా తదితరులు ఫలితాలను విడుదల చేశారు. అభ్యర్థులు అధికారిక వెబ్సైటÙ http://eapcet.tgche.ac.in/ ద్వారా ఫలితాలు తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ ఫలితాల్లో ఉప్పల్ కు చెందిన రుషిక్ ఫస్ట్ ర్యాంక్, అన్షుల్ (మూసాపేట్) రెండో ర్యాంక్, ఎం. వంశీధర్ రెడ్డి(పులివెందుల) మూడో ర్యాంక్ సాధించారు. వర్సిటీలో ఇటీవల ప్రాథమిక కీ విడుదల చేసి అభ్యర్థుల నుంచి అభ్యంతరాలు స్వీకరించిన అధికారులు ఫలితాలను విడుదల చేశారు. ఈఏపీసెట్ ర్యాంకుల ఆధారంగా ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం కౌన్సెలింగ్ చేపట్టనున్నారు.

కాగా, జేఎన్టీయూ నిర్వహించిన ఈ పరీక్షల్లో భాగంగా మే 4, 5 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాలకు పరీక్షలు జరగగా, మే 9 నుండి 11 వరకు ఇంజనీరింగ్ విభాగానికి పరీక్షలు జరిగాయి. ఈ ఏడాది 1,97,241 మంది విద్యార్థులు ఇంజనీరింగ్, 84,954 మంది అగ్రికల్చర్ పరీక్షలు రాశారు. పరీక్షలు పూర్తయిన ఆరో రోజే ఫలితాలను విడుదల చేస్తుండటం గమనార్హం. ఈసారి పరీక్ష ముగియగానే ప్రాథమిక కీ ఆధారంగా కంప్యూటర్ స్క్రీన్ పై మార్కులు ప్రత్యక్షమయ్యేలా కొత్త విధానాన్ని ప్రవేశపెట్టారు.

## భారీగా తగ్గిన చికెన్ ధరలు

హైదరాబాద్ తెలంగాణ వాణి)



సాధారణంగా ఎండాకాలం వచ్చిందంటే చికెన్ ధరలు తగ్గుతుంటాయి. కోళ్లకు వ్యాధులు రావడం, ఎండాకాలం కావడంతో శరీరానికి వేడి చేస్తుందని తక్కువ తినడం ఇలా రకరకాల కారణాల వల్ల చికెన్ ధరలు తగ్గుతుంటాయి. కానీ ఈ ఏడాది మాత్రం అందుకు భిన్నంగా చికెన్ ధరలు గతవారం భారీగా పెరిగాయి. తెలుగు రాష్ట్రాలలో కేజీ చికెన్ ధర ఏకంగా రూ.300 నుండి రూ.350 వరకు పలికింది. అయితే మళ్లీ ఈ రోజు ధరలు భారీగా తగ్గాయి. హైదరాబాద్ లో స్కిన్ లెస్ చికెన్ కేజీ ధర రూ.250 నుండి రూ.260 మధ్య విక్రయిస్తున్నారు.

ఖమ్మంలో కేజీ చికెన్ ధర రూ.280గా ఉంది. అంతే కాకుండా ఏపీ విషయానికి వస్తే విజయవాడలో కేజీ రూ.310 అమ్ముతుండగా గుంటూరులో రూ.260, రాజమండ్రిలో రూ.250కి కేజీ అమ్ముతున్నారు. మొన్నటి వరకు చికెన్ ధరలు పెరగటంతో చాలా మంది ప్రత్యామ్నాయంగా చేపలు తినేందుకు ఎక్కువ ఆసక్తి చూపించారు. ఇప్పుడు మళ్లీ ధరలు తగ్గడంతో చికెన్ సెంటర్ల వద్ద క్యూ కడుతున్నారు. ఇక మటన్ విషయానికి వస్తే హైదరాబాద్ లో కేజీ రూ.800 నుండి రూ.950 వరకు పలుకుతోంది. ఇతర జిల్లాల్లో రూ.700 నుండి రూ.800 వరకు విక్రయిస్తున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మతం పులుముతారా?..

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్ తెలంగాణ వాణి)

ఎస్ఐఆర్‌తో కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆరోపణలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులపై సీఎం రేవంత్ రెడ్డికి నమ్మకం లేదని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మతం రంగు పులిమే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక మతం ఓట్లను కేంద్ర ప్రభుత్వం తొలగించే ప్రయత్నం చేస్తోందని సీఎం మాట్లాడారని ముఖ్యమంత్రి స్థానంలో ఉండి రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. ఎస్?ఐఆర్ ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆధ్వర్యంలోనే జరుగుతుంది తప్ప ప్రతి పోలింగ్ బూత్ కు నరేంద్ర మోడీ రాలేరన్నారు. బీఎల్వోలతో పాటు పార్టీలు నియమించిన బీఎల్ఏలు ఉంటారన్నారని పార్టీలు నియమించిన బీఎల్ఏలు ఉంటే కుట్ర ఎలా జరుగుతుందో చెప్పాలన్నారు. ఎస్ఐఆర్?లో ఎలాంటి అవకతవకలు లేకున్నా కాంగ్రెస్ అనవసర విమర్శలు చేస్తోందన్నారు. ఎస్ఐఆర్ తో కుట్ర చేస్తోందని ఆరోపిస్తున్న బీఆర్ఎస్ ఈ కుట్ర ఏ గ్రామంలో జరిగే అవకాశం ఉందో చెప్పాలని సవాల్ విసిరారు. ఓ వర్గం వారిని రెచ్చగొట్టే విధంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ వ్యవహరిస్తోందన్నారు. ఓటర్ జాబితాను ప్రక్షాళన చేసేందుకే ఎస్ఐఆర్ నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.

ప్రతి పైసా కేంద్రమే ఇస్తుంటే ధాన్యం ఎందుకు కొనడం లేదు: రేవంత్ రెడ్డి సర్కార్ తన బాధ్యతను అధికారులు, కేంద్రంపై నెట్టేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ధాన్యం కొనుగోలులో తెలంగాణ ప్రభుత్వం విఫలం అయిందని రైతుల ధాన్యం కొనలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందన్నారు. ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు ధర్నా చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఇవాళ హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన ధాన్యం కొనుగోళ్లకు ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వమే ఇస్తోందని అయినా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ధాన్యంకొనుగోలు చేయడం లేదో రైతులకు సమాధానం చెప్పాలన్నారు. రుణమాఫీ అరకొరగా చేశారని, రైతు భరోసా పూర్తిగా చేయలేదని దుయ్యబట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చట్లేదన్నారు. మంత్రులు జిల్లాలకు వెళ్లి ధాన్యం కొనుగోళ్లను పర్యవేక్షించాలన్నారు. ఒక్కో యూరియా బస్తాపై కేంద్రం రూ. 2500 ఖర్చు చేస్తోందని ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం సరిగా అమలు చేయట్లేదన్నారు.

# ఒక్కరి వల్ల జరగదు..

## సీఎం పదవిపై మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ తెలంగాణ వాణి)



ముఖ్యమంత్రి పదవి విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అత్యాశకు వెళ్లి అందని ద్రాక్ష కోసం ఎగిరెగిరి కాళ్లు విరగొట్టుకోబోనన్నారు. ఈ విషయంలో తనకు చాలా క్లారిటీ ఉందని స్పష్టం చేశారు. తాజాగా ఓ న్యూస్ చానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన మంత్రి.. పలు అంశాలపై స్పందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కావాలనే కోరిక ఉందా అని అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ.. మనిషికి కోరిక ఉండటం తప్పేమి కాదని, తలరాతలో ఏం రాసి ఉంటే అది జరుగుతుంది తప్ప ఆ రాతను ఒక వ్యక్తి, వ్యక్తులో మార్చలేరన్నారు. మేరేసే జోడో అంటూ సీఎంకు మోడీ ఇచ్చిన ఆఫర్?ను రేవంత్ రెడ్డి ఉపయోగించుకోకపోతే ఆ అవకాశాన్ని పొంగులేటి ఉపయోగించుకోబోతున్నారనే ప్రచారంపై మంత్రి స్పందించారు. ప్రధాని వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని చెప్పారు. తనకు ఎమ్మెల్యేల్లో ఎలాంటి గ్రూప్ లేదని తన గ్రూపే కాంగ్రెస్ గ్రూప్ అని చెప్పారు. ఒక రైతు కుటుంబంలో పుట్టిన తాను వ్యవసాయం ప్రత్యక్షంగా చేశానని వ్యాపారంలో వృద్ధి చెందానని రాజకీయాల్లోకి వచ్చి 13 నెలల్లో ఎంపీ అయ్యానన్నారు.

తన వారసుడు ఎవరంటే?:

తన రాజకీయ వారసుడు అంటూ ఇప్పుడు ఎవరూ లేరని పొంగులేటి స్పష్టం చేశారు. భగవంతుడు ఆయుష్షు ఇస్తే మరో 15-20 ఏళ్లు ఉంటాను. ఆ తర్వాత ఎవరు సమర్థులో వారు వారసుడిగా వస్తారన్నారు. గత ప్రభుత్వంలో టికెట్ ఇవ్వకుండా తడిబట్టతో గొంతుకోశారన్నారు. బీఆర్ఎస్ వచ్చే ఎన్నికల తర్వాత వీ=జా (మెదక్ రీజనల్? సమితి)గా మారుతుందని ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కేవలం ఉమ్మడి మెదక్ జిల్లాకే పరిమితం కాబోతోందని అది కూడా 1 లేదా 2 స్థానాలు మాత్రమే గెలుస్తుందన్నారు. ఒక వ్యక్తిని, ఓ పార్టీని నమ్మి పవర్ లేకపోయినా ఐదేళ్లు ప్రజల్లో బ్రతికి ఉన్నానని అదే ప్రజల దీవెనలతో తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పుకు కారణమైన వారిలో ఒకరిగా ఉన్నానన్నారు. భగవంతుడు ఆయుష్షు ఇచ్చినంత వరకు పేదల పక్షాన ఉంటూ వారితోనే ఈ జీవితాన్ని ముగించాలనే కోరిక ఉందన్నారు.



## భారత్‌కు చేరిన మరో ఎల్పీజీ నౌక 'సైమి'

హైదరాబాద్ తెలంగాణ వాణి)

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలతో దేశంలో ఇంధన సరఫరాపై ఆందోళన నెలకొంది. ఈ తరుణంలో ఎల్పీజీని తీసుకొస్తున్న మరో భారత నౌక 'సైమి' హర్మూజ్‌ను దాటి సురక్షితంగా భారత్‌కు చేరింది. ఆదివారం గుజరాత్‌లోని కాండ్లా పోర్టుకు చేరిన ఈ ట్యాంకర్‌లో సుమారు 20,000 టన్నుల ఎల్పీజీ గ్యాస్ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఖతార్‌లోని రాస్ లఫాన్ టెర్మినల్ నుంచి బయల్దేరిన ఈ క్యారియర్.. మే 13న హర్మూజ్‌ను దాటింది. మరో నౌక 'సన్‌షైన్' గురువారం హర్మూజ్ ను దాటిందని.. 46,427 టన్నుల ఎల్పీజీతో సోమవారం నాటికి న్యూ మంగళూరు పోర్టుకు చేరుకుంటుందని నౌకాయాన శాఖ వెల్లడించింది. ఈ రెండు నౌకల్లోని వంటగ్యాస్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు చెందినదని అధికారులు తెలిపారు. హర్మూజ్‌పై ఆంక్షలు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు జలసంధిని దాటిన భారత నౌకల సంఖ్య 13కు చేరింది. మరోవైపు భారత్‌కు ఇంధనం రవాణా చేస్తున్న మరో 12నౌకలు గల్ఫ్‌లోనే చిక్కుకుపోయాయని పేర్కొన్నారు.

## 8 మంది మావోయిస్టుల అరెస్ట్




చర్ల: తెలంగాణ వాణి)

ఛత్తీస్‌గఢ్-మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో కొనసాగుతున్న ఆపరేషన్‌లో భాగంగా గడ్చిరోలి పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సంయుక్తంగా నిర్వహించిన గాలింపు చర్యల్లో 8 మంది మావోయిస్టులు అరెస్టయ్యారు. వారి నుంచి రూ.63 లక్షలకు పైగా నగదుతో పాటు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. సరిహద్దు అడవుల్లో మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందుకున్న భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టి అరెస్ట్ చేశాయి.

## ధాన్యం కొనుగోలు, లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

- కొనుగోలు సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి: మే,17(తెలంగాణ వాణి ప్రతినిధి )**
పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి కాలనీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, గంగారం ఐకేపీ కేంద్రాన్ని, అగ్రికల్చర్ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న వరి ధాన్యం, మక్కల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం మండలంలోని మంగపేట గ్రామంలో ఉన్న అన్నదాత రైస్ మిల్లును సందర్శించి ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా ప్రతిరోజూ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. రైస్ మిల్లుల్లో అన్‌లోడింగ్ త్వరితగతిన పూర్తిచేయాలని, లారీల షెడ్లు పెండింగ్‌లో ఉండకుండా క్రమం తప్పకుండా క్లియర్ చేయాలని మిల్లర్లకు ఆదేశించారు.రైతులకు కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు, రవాణా ప్రక్రియలను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, పౌర సరఫరాల శాఖ సిబ్బంది రవీందర్, రాజి రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగీతంలో ఆర్ట్ ఆఫ్ గివింగ్ స్వచ్ఛంద సంస్థ వాలీబాల్ కిట్ల పంపిణీ




**సంగారెడ్డి/రాయికోడ్:17 మే (తెలంగాణ వాణి ప్రతినిది)**
ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు ఆర్ట్ ఆఫ్ గివింగ్ స్వచ్ఛంద సంస్థ వారు రాయికోడ్ మండలం సింగీతం గ్రామంలో సర్పంచ్ శ్రావణి నిరంజన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఆర్ట్ ఆఫ్ గివింగ్ స్వచ్ఛంద సంస్థ నెలకొల్పి 13 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం సింగీతం గ్రామ యువ క్రీడాకారులకు ఈ క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువకులలో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం పెంపొందించాలనే సదుద్దేశంతోనే క్రీడాకారులకు ఈ వాలీబాల్ కిట్లను పంపిణీ చేశామని పేర్కొన్నారు. యువత క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగీతం గ్రామ సర్పంచ్ శ్రావణి నిరంజన్, ఉప సర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు ప్రశాంత్ బిఆర్ఎస్ నాయకులు మక్సుద్ ,కిష్టయ్య ,రామకృష్ణ నిరంజన్,అఫ్సర్,మోహిన్, భరత్ ,మధు,మనోజ్ ఉదయ్ గ్రామ పెద్దలు, వాలీబాల్ క్రీడాకారులు మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి అండగా పెళ్లి కానుక

- కల్యాణ లక్ష్మి షాదీముబారక్ ద్వారా రూ.11116 ఆర్థిక సహాయం
- మామిడి పల్లి సర్పంచ్ షబానా మహబూబ్ పటేల్



**రాయికోడ్, మే 17(తెలంగాణ వాణి ప్రతినిధి)**
గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, రాయికోడ్ మండలం మామిడి పల్లి గ్రామ సర్పంచ్ షబానా నాజ్ మహబూబ్ పటేల్ మాట నిలబెట్టుకున్నారు. ఆడపడచు కానుక గా గ్రామంలోని ఆడబిడ్డల వివాహాలకు తన వంతు సహాయం గా రూపాయలు 11116 నగదు ఆర్థిక సహాయం అందిస్తానన్నారు. ఈ నూతన శ్రీకారానికి ఆదివారం సర్పంచ్ మహబూబ్ పటేల్ శ్రీకారం చుట్టారు. మామిడిపల్లి గ్రామానికి చెందిన హంజా పటేల్ కుమార్తె రెహానా బేగం వివాహానికి హాజరైన సర్పంచ్ షబానా నాజ్ మహబూబ్ పటేల్ నూతన వధూవరులను ఆశీర్వదించి, ఆడపడుచు కానుకగా ?11,116/- రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాబర్ పటేల్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు హసన్ పటేల్, పంచాయతీ కారోబార్ ఫక్రొద్దీన్, నాయకులు చాకలి శంకర్,కత్తెర సతీష్,రవి, సాజిద్,మహుముద్,కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థులకు సన్మానం.

**ఇబ్రహీంపట్నం మే 17 (తెలంగాణ వాణి విలేకరి)**
పదవ తరగతిలో మంచి మార్కులు పొందిన విద్యార్థిని,విద్యార్థులకు జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము అధ్యక్షతన పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా విజయోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి ర్యాంకును సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోధూరు ఇబ్రహీంపట్నం మండలం కు



చెందిన గిన్నె ప్రణీతకు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్ చేతుల మీదుగా పదివేల రూపాయల పారితోషకంతో పాటు ప్రశంస పత్రాన్ని అందజేయడం జరిగింది. అంతేకాకుండా మండల స్థాయి మొదటి,రెండవ ర్యాంకులను సాధించిన బోడ హర్షిణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోధూరు, ఇబ్రహీంపట్నంమోడల్ స్కూల్ జి వైష్ణవిలు మంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థినిలను ఇబ్రహీంపట్నం మండల విద్యాశాఖ అధికారి బండారి మధు, ఉపాధ్యాయులు పలువురు అభినందించారు.

## ప్రజాపాలనలో వరదలకు ధ్వంసం అయిన చెరువు కట్టల మరమ్మత్తులు కరువు

**ఆయకట్టలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్**

**కామారెడ్డి జిల్లా మే 17 :(తెలంగాణ వాణి ప్రతినిధి)**
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట్ మండలంలో ఆదివారం రోజున కన్నాపూర్ పోల్కంపేట్ మరియు కొత్తపల్లి గ్రామాలకు పంట నీరు అందించే 100 సంవత్సరాల చరిత్ర గల ప్రధాన చెరువు గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు చెరువు కట్ట తెగిపోయి కొన్ని కిలోమీటర్ల వరకు చెరువు పరివాహక ప్రాంతంలోని పంట పొలాలలో మట్టి పేరుకు పోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఇప్పటివరకు చెరువు కట్ట మరమ్మత్తు పనులు జరగలేదని ప్రస్తుత ఎమ్మెల్యే మదన్ మోహన్ పట్టించుకోవడంలేదని స్థానిక గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ గారిని సంప్రదించగా వెంటనే ఆదివారం రోజున చెరువుకట్టను సందర్శించి రైతులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. మాజీ



ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ సంబంధిత అధికారులకు ఫోన్ చేయగా చెరువు కట్ట మరమ్మత్తుల కొరకు ప్రభుత్వానికి పలుమార్లు ప్రతిపాదనలు పంపగా ఇప్పటివరకు నిధులు మంజూరు కాలేదని తెలిపారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ వచ్చే వారం రోజులలో మరమత్తు పనులను ప్రారంభించక పోతే కన్నాపూర్ గ్రామం నుండి మూడు గ్రామాల రైతులతో తాను పాదయాత్రగా వెళ్లి కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆగ్రహం వ్యక్తం చేసారు. లింగంపేట్ మండలంలోని కన్నాపూర్, పోల్కంపేట్ మరియు లింగంపల్లి చెరువు కట్టలను వెంటనే ప్రభుత్వ అధికారులు సందర్శించి మరమ్మత్తు పనులు ప్రారంభించాలని సూచించారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చి సందర్శించిన లింగంపల్లి బ్రిడ్జి పనులే జరగలేదని ప్రస్తుత ఎమ్మెల్యే రైతులను ఆదుకోవడంలో మరియు చెరువుల మరమ్మత్తులు చేపట్టడంలో పూర్తిగా విఫలం అయ్యాడని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ వెంట మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, వందలాది మంది పరిసర గ్రామాల రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థినులను సన్మానించిన సిద్దిపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే.రవీందర్ రెడ్డి

**హుస్నాబాద్ మే 17 (తెలంగాణ వాణి ఆర్ సి)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 2026 విద్యా వారోత్సవాల ఏడవ రోజులో భాగంగా సిద్దిపేట్ పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హుస్నాబాద్ బాలికల జూనియర్ కళాశాలలోని బైపిసి ప్రథమ సంవత్సరం విభాగంలో 440 మార్కులకు గాను 421 మార్కులు సాధించిన విద్యార్థిని ఏం. సంగీత, హెచ్ఈసి ద్వితీయ సంవత్సరం విభాగంలో 1000 మార్కులకు గాను 975 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థిని తకావత్ తేజస్వినిలను వారి తల్లిదండ్రులను సిద్దిపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి



కే.రవీందర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల విద్యార్థినిలు కార్పొరేట్ కళాశాలకు దీటుగా ఫలితాలను సాధిస్తున్నారని తెలుపుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని పట్టుదలతో ముందుకెళ్తూ ఉన్నత స్థానాలలో స్థిరపడాలని సూచించారు. పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ పొందాలని పేర్కొన్నారు. జిల్లా, రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ వి.లలిత అధ్యాపక అధ్యాపకేతర బృందం అభినందించారు.

## జీవితంలో గురువు స్థానం మహోన్నతమైనది

**- ఏఎంఓ పీఎం షేక్**

**ధర్మారం :మే 17(తెలంగాణ వాణి )**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ఉన్నత పాఠశాలలో 38 సంవత్సరాల క్రితం పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పీఎం షేక్ హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో గురువు స్థానం మహోన్నతమైనదని పేర్కొన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే, ఉపాధ్యాయులు జీవితాన్నిస్తారని ఆయన అన్నారు. పూర్వ విద్యార్థులు తాము చదివిన ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ప్రస్తుత విద్యార్థులకు మార్గదర్శకంగా నిలవాలని ఆయన కోరారు. ఇన్ని ఏళ్ల తర్వాత తమకు బోధించిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించడం ఎంతో గర్వకారణమని అభినందించారు. పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆనాడు తాము నేర్పించిన విలువలతో కూడిన విద్యను నేటి వరకు కొనసాగిస్తూ సమాజంలో మంచి పేరు తెచ్చుకుంటున్న విద్యార్థులను చూసి మురిసిపోతున్నామని అన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ బాల్య జ్ఞాపకాలను నెమరువేసుకుని ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, పూర్వ ఉపాధ్యాయులు



సామ లక్ష్మారెడ్డి, సారాబు నరేష్, కాపర్తి మునిందర్, అంబటి లింగన్న, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న సర్పంచ్ బృందం

రాజపేట మే: 17(తెలంగాణ వాణి విలేకరి) యాదాద్రి భువనగిరి జిల్లారాజాపేట మండలంలోని రేణిగుంట గ్రామంలో మేనిఫెస్టో అమలు చేస్తున్న రేనికుంట ప్రధమ పౌరుడు. కోతులు,కుక్కల నివారణకు ప్రత్యేక కార్యాచరణ అమలు. గడప గడపకు సమస్యలు తెలుసుకుంటున్న రేణికుంట పాలకవర్గం ఆదర్శ కార్యక్రమాలకు శ్రీకారం కొరకు అందరి వాడుగా గుర్తింపు కోసం గడప గడపకు వెళ్లి ప్రజల బాగోగులు తెలుసుకోవడం, కోతులు కుక్కల బెడద నుండి రైతులు ప్రజలను కాపాడేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయడం, మేనిఫెస్టో లోని అంశాలు నెరవేర్చేందుకు అడుగులు ముందుకు వేయడం, మేమున్నామంటూ భరోసా ఇస్తూ అనేక అంశాలపై ప్రజలతో పాలు పంచుకుంటున్న రాజపేట మండలం రేణిగుంట గ్రామ సర్పంచ్ కర్రె వెంకటేశం పాలకవర్గం జిల్లాస్థాయిలో ఆదర్శంగా నిలిచింది. తనదైన శైలిలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ మరెన్నో కార్యక్రమాలను గ్రామంలో చేపట్టనున్నట్లు రేనికుంట పాలకవర్గం స్పష్టం చేసింది. రాజాపేట మండలం పోరాటాల గడ్డ రేణికుంట గ్రామంలో సర్పంచ్ కర్రె వెంకటేశం పాలకవర్గం గెలిచిన మరుసటి రోజు నుండి సమస్యల పరిష్కారంలో ప్రజలలో కలిసి కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రభుత్వం సూచనలను ఆచరిస్తూ మరిన్ని కొత్త కార్యక్రమాలను అమలు చేస్తూ అన్ని పార్టీల నాయకుల ఆధరాభిమానాలను పొందుతున్నారు. 27 అంశాలతో కూడిన



ప్రత్యేక చార్ట్ ను సిద్ధం చేసి ఇంటింటికి పాలకవర్గం వెళ్లి పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. సుమారు 500 ఇండ్లు ఉన్న గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఉపసర్పంచి వార్డు సభ్యులతో కలిసి ప్రత్యేక బృందంగా ఏర్పడిన పాలకవర్గం గ్రామస్తులు తెలిపిన వివరాలను నమోదు చేసుకుంటున్నారు. అందుకు అనుకూలంగా స్పందిస్తూ వారికి సమాధానం చెబుతున్నారు. ప్రజలకు కనీస అవసరాలు అయిన నీరు వీధి దీపాలు పారిశుద్ధ్యం తో పాటు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయంపై ఆరా తీశారు. వారికి అవసరమయ్యే సహాయాన్ని కూడా అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా గ్రామ పాలకవర్గం ప్రత్యేక గ్రూప్ గా ఏర్పడి ఫోన్లో చర్చించుకోవడం మరో విశేషం. 100 మంది ప్రత్యేక బృందంగా ఏర్పడి రక్తదానం చేయాలని కోరడంతో ఇంటింటికి రక్తదానం చేసేందుకు పాలకవర్గం ప్రత్యేక కృషి చేస్తుంది. గ్రామంలో సుమారు 2,200 మంది పైగా జనాభా ఉండగా 1800 ఓటర్లు ఉన్నారు. ఎన్నికల ముందు కర్రే వెంకటేశం విడుదల చేసిన మేనిఫెస్టో లోని అంశాలను ఒకొక్కటిగా అమలు చేస్తూ ముందుకు అడుగులు వేస్తున్నాడు. ఆడపిల్ల పుడితే 5000 నగదు డిపాజిట్ చేసే కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుంది. గ్రామంలో రెవెన్యూ పరిసరాల్లోని సుమారు 700 కోట్లను ప్రత్యేక బృందంతో అదుపులోకి తీసుకొని మెదక్ ఫారెస్ట్ ఏరియాలో వదులుపెట్టి వస్తున్నారు. సుమారు 100 కుక్కలను బంధించి దూరప్రాంతాల్లో వదిలిపెట్టి వచ్చేలా ప్రత్యేక బృందంతో చర్యలు తీసుకున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కారం కోసం పాలకవర్గం సహకారంతో కర్ర వెంకటేశం ముందుకెళ్లడం మరో ప్రత్యేకత. అంతేకాకుండా మరిన్ని కార్యక్రమాలను అమలు చేసేందుకు సర్పంచ్ బృందం కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా అధికార బృందం రేనికుంట పై ప్రత్యేక దృష్టి సారించింది. సర్పంచి బృందం చేస్తున్న కార్యక్రమాలను తెలుసుకొని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అభినందిస్తున్నారు. ఇలాంటి సర్పంచ్ పాలకవర్గానికి ప్రత్యేక నిధులు అందిస్తే తీసుకున్న నిర్ణయాలు తొందరగా అమలయ్యే అవకాశాలుంటాయి. ప్రత్యేక నిధులు కేటాయించి రేణిగుంట పాలకవర్గానికి సహకరించాలని ప్రజలు కోరుతున్నారు.

## దళితుల అభివృద్ధి, హక్కుల రక్షనకై జిల్లాలో ఆర్‌పిఐ (ఏ) పార్టీ పోరాటం

**హుస్నాబాద్ మే 17 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఆర్ పి ఐ (ఏ) పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కొంపల్లి ప్రభుదాస్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయాలని జాతీయ అధ్యక్షులు రామ్‌దాస్ అథవాలే సూచనల మేరకు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా హుస్నాబాద్ నియోజకవర్గం లో వివిధ పార్టీల నుంచి నాయకులు ఆర్.పి.ఐ (ఏ) పార్టీలో జాతీయ అధ్యక్షులు రామ్‌దాస్అథవాలేసమక్షంలో చేరడం జరిగిందని, వారిని వివిధ బాధ్యతల్లో నియమిస్తూ పార్టీ విధానాలకు అనుగుణంగా ప్రజా సమస్యలపై దళిత బహుజనుల సమస్యలపై పోరాడాలని, రాజ్యాంగ రక్షణలో ముందుండాలని సూచించారు. పార్టీపరంగా ప్రతి గ్రామం నుంచి బలోపేతం చేసేందుకు వీలుగా పార్టీ యొక్క గ్రామ కమిటీలు, మండల కమిటీలు, జిల్లా కమిటీలను




నియమిస్తామని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున దళిత బహుజనులకు అంబేద్కర్ ఆశయాల ఇంగా పనిచేసేందుకు పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని తెలిపారు. సిద్దిపేట జిల్లా కన్వీనర్ గా నియమితులైన ఆరె కిశోర్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వారసులుగా, భారత రాజ్యాంగ రక్షకులుగా ?డా.రామ్ దాస్ అథవాలే జాతీయ అధ్యక్షుడు,కేంద్ర సామాజిక న్యాయం,సాధికారత శాఖ మంత్రి ఆలోచనలకు అనుగుణం గా జిల్లా వ్యాప్తం గా ఉన్న దళిత బహుజనుల ను ఏకం చేసి ఏద్దైతే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పారో పొలిటికల్ కీస్ ఈస్ మాస్టర్ కి అని ఆ విధంగా ముందుకు వెళ్తూ రాజ్యాధికారం దిశగా దళిత బహుజనులు కదిలే ప్రయత్నంలో ముందు ఉంటామని తెలిపారు. జాతీయ అధ్యక్షులు పిలుపునిచ్చిన జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించి పెద్ద ఎత్తున ప్రజల్లో పార్టీని తీసుకెళ్తామని మేమంతా వేరే అగ్రకుల ఆధిపత్య పార్టీలలో కాకుండా దేశంలోనే ఒక బలమైన దళిత నాయకుడి ఆధ్వర్యంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. నియామకాల సిద్దిపేట జిల్లా కన్వీనర్ : ఆరె కిశోర్,జిల్లా కో కన్వీనర్ వేల్పుల మహేష్ బాబు, మంద వంశీ,హుస్నాబాద్ మండల కన్వీనర్ సుంకే రమేష్,భీమదేవరపల్లి మండల కన్వీనర్ దేగల మహేందర్ నియమితులు అయ్యారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీ , ఎమ్మెల్యే

**రైతులకు అండగా ఉంటాం భువనగిరి ఎంపీ చామల, ఎమ్మెల్యే వీరేశం భరోసా :**

**నకిరేకల్ : మే17 ( తెలంగాణ వాణి)**
నకిరేకల్ పరిధిలోని అయిటిపాముల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు శ్రీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు నకిరేకల్ ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతుల నుండి ధాన్యం సేకరణ ప్రక్రియ తూకం విధానం తరలింపు ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు." రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది" అని స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు , త్రాగునీరు , నీడ , విశ్రాంతి స్థలం అందుబాటులో ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దళాల ప్రమేయం లేకుండా, పారదర్శకంగా కొనుగోలు జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులు, వ్యవసాయ పౌరసరఫరాల శాఖ అధికారులు, రైతులు మరియు



తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మురుగునీటి కాలువ దుర్వాసన సమస్యకు శాశ్వత పరిష్కారం

- త్వరలో 10 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, మే 17, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
బీరం గూడ డివిజన్ పరిధిలోని జయలక్ష్మి నగర్, లక్ష్మి సాయి మెడోస్ కాలనీల మీదుగా వెళ్తున్న ప్రధాన మురుగు నీటి కాలువలో గల బండతో మురుగు నీరు ఒకే చోట నిల్వ ఉండడం మూలంగా వెలువడుతున్న దుర్వాసన సమస్యను వారం రోజుల్లో పరిష్కరిస్తామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఆదివారం ఉదయం అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ తో కలిసి కాలువను పరిశీలించారు. అనంతరం కాలనీ వాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే జీఎంఆర్ స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వారం రోజుల్లో బండను పూర్తిగా తొలగించి కాలువను శుభ్రపరచాలని జిహెచ్ఎంసి ఇరిగేషన్ ఎఇ గులాం ను ఆదేశించారు. కాలువ దుర్వాసన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెడుతున్నామని తెలిపారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. కాలనీలలో సీసీ రోడ్లు, యుజిడిల నిర్మాణం కోసం 10 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని.. ఈ నెల 23వ తేదీన శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. తాము ఎదుర్కొంటున్న సమస్యను విన్నవించిన వెంటనే స్పందించి.. పరిష్కారం దిశగా కృషి చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈఈ సురేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## పరీక్ష ఏదైనా జాగృతి కళాశాల నెంబర్ వన్



**వనపర్తి : మే 18, తెలంగాణ వాణి ప్రతినిధి ) :**
టీజీ – ఈఏపిసిఈటీ 2026
(టీజీ ఈఏపీసీఈటీ – తెలంగాణ స్టేట్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) ఫలితాలలో మా జాగృతి కళాశాల విద్యార్థులు ఇంజనీరింగ్ విభాగంలో సిహెచ్. అర్జున్ 4445 ర్యాంకు , రాహుల్ 4972 ర్యాంకులు సాధించి వనపర్తి జిల్లాలో సరికొత్త రికార్డును సృష్టించి జిల్లా నెంబర్ వన్ గా నిలిచారు అదే విధంగా మీనా 13363, అగ్రికల్చర్ విభాగంలో కే. శిల్ప 10564, ఎన్. అర్చన 14698, వంటి అత్యుత్తమ స్టేట్ ర్యాంకులు సాధించారు, 5 వేల లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఇద్దరు, 15 వేల లోపు ర్యాంకులు ఐదుగురు, 30 వేల లోపు ర్యాంకులు 15 మంది విద్యార్థులు, ర్యాంకులు సాధించడం జరిగింది టీజీ – ఈఏపిసిఈటీ లో 123 మంది కోచింగ్ తీసుకోగా 96 మంది విద్యార్థులు ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగంలో అర్హత సాధించి వనపర్తి జిల్లాలో సరికొత్త రికార్డును సృష్టించడం జరిగింది. ాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంకులను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంబటి వినోద్ కుమార్, యజమాన్య సభ్యులు శ్యామ్ కుమార్, సత్యనారాయణ , భాస్కర్ అధ్యాపక, అధ్యాపకేతర బృందం, బొకె, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంబటి వినోద్ కుమార్, మాట్లాడుతూ ఇంటర్ విద్య అంటే కేవలం ఐపిఈ మార్కులే కాదు జేఈఈ, నీట్, టీజీ – ఈఏపిసిఈటీ అని చెప్పారు మా కళాశాల విద్యార్థులు ఎటువంటి లాంగ్ టర్మ్ కోచింగ్ లేకుండా రెగ్యులర్ ఇంటర్ విద్యతో పాటు జేఈఈ, నీట్, టీజీ – ఈఏపిసిఈటీ బ్యాచులను సమర్ధవంతంగా నిర్వహిస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా సాధారణ విద్యార్థులతో రాష్ట్ర, జాతీయ స్థాయి ర్యాంకులను సాధిస్తూ ఉమ్మడి జిల్లాలో సంచలనాలు సృష్టిస్తున్న ఏకైక కళాశాల జాగృతి కళాశాల అదే విధంగా ఐపిఈ పాస్ పర్సెంటేజ్ లో కూడా నెంబర్ -1 స్థాయిలో ఉంది అని తెలియచేయుటకు ఎంతో సంతోషిస్తున్నాం. విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయడం ఏమనగా తక్కువ మంది విద్యార్థులతో కార్పొరేట్ ప్రణాళికా మెటీరియల్ తో 26 సంవత్సరాల అనుభవం గల కార్పొరేట్ స్థాయి అధ్యాపకులతో జేఈఈ, నీట్, టీజీ – ఈఏపిసిఈటీ బ్యాచులను సమర్ధవంతంగా నిర్వహించడం జరుగుతుంది, దీనికి నిదర్శనమే పై ఫలితాలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యజమాన్య సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యా వారోత్సవాల ముగింపు సందర్భంగా దాతల సన్మానం

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి సహకారం కొనసాగిస్తాం : ఐటీసీ ప్రతినిధులు**



**భద్రాచలం, మే 17 (తెలంగాణ వాణి)**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం అటానమస్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11 నుంచి 17 వరకు నిర్వహించిన విద్యా వారోత్సవాలు ఆదివారం ముగిశాయి. చివరి రోజు కార్యక్రమంలో సిఎస్ఆర్ దాతలు, ఇతర దాతలను సన్మానించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటీసీ డీజీఎం చెంగల్‌రావు హాజరై మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి, విద్యార్థుల సదుపాయాల కల్పనలో ఐటీసీ సంస్థ సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాటర్ కూలర్లు అందించిన రోటరీ క్లబ్ తరపున డి.వి.కే నాయుడు, కంప్యూటర్ ప్రింటర్ అందించిన సిపిడిసి సభ్యుడు జి. శంకరరావు, కళాశాలకు పూల కుండీలు, మొక్కలు అందించిన మాగంటి వెంకటేశ్వరరావు, ఐటీసీ అసిస్టెంట్ హెచ్ఆర్ మేనేజర్ బి. విశ్వనాథ్ పాల్గొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, కళాశాల సదుపాయాల పెంపుకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. కళాశాలలో చదివి ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులను ఈ కార్యక్రమంలో అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సింఫనీ పార్క్ హోమ్స్ స్థలాలను పరిరక్షిస్తాం

- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- కాలనీవాసులతో సమావేశం.. అధైర్యపడవద్దని భరోసా

**పటాన్ చెరు , మే 17 (లితెలంగాణ వాణి రిపోర్టర్)**
పటాన్ చెరు డివిజన్ పరిధి లోని సింపని పార్క్ హోమ్స్ లో గల కాలనీ స్థలాలను ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షిస్తామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కాలనీ వాసులకు భరోసా అందించారు. గజం స్థలం సైతం కబ్జా కానివ్వమని తెలిపారు. కాలనీ ఏర్పాటు చేసిన సమయంలో కాలనీ అవసరాల కోసం ఆరు వేల గజాల స్థలాన్ని సంబంధిత బిల్డర్ కేటాయించడం జరిగిందని.. తదనంతరం బిల్డర్ స్వార్థంతో కొందరు వ్యక్తులకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని.. ఈ అంశంపై హైకోర్టులో స్టే ఉన్నప్పటికీ..ఇటీవల కొందరు ఆ భూమి తమకు రిజిస్ట్రేషన్ చేశారంటూ కబ్జా చేసేందుకు ప్రయత్నించడం జరుగుతోందంటూ కాలనీవాసులు ఎమ్మెల్యే జీఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై చర్చించేందుకు ఆదివారం ఉదయం సింఫనీ పార్క్ హోమ్స్ కమ్యూనిటీ లో నివసిస్తున్న గృహ యజమానులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ.. నిబంధనలకు అనుగుణంగా కాలనీ అవసరాల కోసం కేటాయించిన స్థలాన్ని బిల్డర్ కక్కుర్తి తో ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయడం చట్టపరంగా నేరమని తెలిపారు. చట్టం ప్రకారం ఈ స్థలం కాలనీకి చెందుతుందని తెలిపారు. ఈ అంశంలో ఎవరైనా తమ స్థలం అంటూ బల ప్రయోగానికి దిగితే క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కాలనీ వాసులు ధైర్యంగా ఉండాలని.. ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు.. ఆంజనేయ స్వామి దేవాలయాన్ని పునర్నిర్మించడంతో పాటు రామాలయం, శివాలయం, అమ్మవారి దేవాలయాలను సైతం సొంత నిధులతో నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

**ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం**
2016లో కాలనీ ఏర్పాటైన నుండి నేటి వరకు అన్ని అంశాల్లో అండగా ఉంటూ తమ కాలనీకి కుటుంబ పెద్దగా వ్యవహరిస్తున్న పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని దిశా కమిటీ సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాసాల సుధాకర్ అన్నారు. కాలనీ అభివృద్ధిలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాత్ర మరువలేనిదని అన్నారు. తాము ఎల్లప్పుడూ ఆయనకు అండగా ఉంటామని తెలిపారు. కాలనీలో మౌలిక వసతుల కోసం కేటాయించిన స్థలం అంశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సహకారానికి కాలనీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పటాన్చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, జిహెచ్ఎంసి ఈఈ సురేష్ సిఐ వినాయక్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ చారి, హమీద్, డిఈ కృష్ణవేణి, కాలనీ అధ్యక్షులు సత్తిరాజు, సత్య రావు, లింగరాజు, విజయ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గారం మండల పలు గ్రామాల్లో పర్యటించిన మంత్రి అడ్లూరి

**అభివృద్ధి నిర్మాణం పనులకు శంకుస్థాపన**

**జగిత్యాల /బుగ్గారం: 17 మే (తెలంగాణ వాణి విలేకరి)**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండల పలు గ్రామాల్లో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం రోజున పర్యటించి చిన్నాపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కొరకు 20 లక్షల వ్యయంతో భూమి పూజ శంకుస్థాపన చేశారు. అనంతరం బుగ్గారం మండల కేంద్రంలో సాంబశివాలయ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకై 20 లక్షల వ్యయంతో చేపట్టి నటువంటి పనులకు శంకుస్థాపన అదే బుగ్గారం మండలం కేంద్రంలో గ్రంథాలయ భవన నిర్మాణం కొరకు కూడ 20 లక్షల వ్యాయము తో భూమి పూజకు శంకుస్థాపన చేశారు. అనంతరం యశ్వంతరావుపేట గ్రామంలో పాటి పెద్ద చెరువు నుండి కట్టు



కాలువ వ్యవసాయ సాగు నీటి కొరకై అత్యవసర మరమత్తు కు 37.45 లక్షలు వ్యయంతో వెలుగొండ బోల్ చెరువు వరకు చేసే అటువంటి పని కొరకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా (ఎంపీపీ) ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కొరకు 17. 50 లక్షలు వ్యయంతో శంకుస్థాపన చేశారు. అనంతరం శకల్ల గ్రామానికి వెళ్లి ప్రభుత్వ పాఠశాల పహరీ గోడ నిర్మాణం కొరకు 16.10, లక్షల వ్యయంతో శంకుస్థాపన చేస్తూ,అదే శకల్ల గ్రామంలో సిసి రోడ్ల కొరకు10, పది లక్షల ఖర్చుతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని మంత్రి వివరించారు. ఇలాంటి అభివృద్ధి పనులు ఇంతే కాకుండా మరెన్నో ప్రజల కోరిక మేరకు మీ అడుగుజాడల్లో మీ వెనువెంట ఉండి ఎన్నో అభివృద్ధి పనుల కొరకై పాటుపడతానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలు ఎస్సీ వర్గీకరణ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ**

**వనపర్తి : మే 18, (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
వనపర్తి జిల్లా వ్యాప్తంగా మాదిగ సమాజం ఎన్నో ఏళ్ల పోరాటాలతో సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను ప్రతి మాదిగ విద్యార్థి, యువత సద్వినియోగం చేసుకొని విద్య, ఉద్యోగ, నైపుణ్య అభివృద్ధి రంగాలలో ముందుకు రావాలని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ పిలుపునిచ్చారు. అదివారం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఎమ్మార్పీఎస్ ఌ అనుబంధ సంఘాల జిల్లా కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త గంధం గట్టయ్య మాదిగ, నాయకులు రాజానగరం రాజేష్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు గ్రామ స్థాయిలో ఎమ్మార్పీఎస్‌ను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా లభించే అవకాశాలను అందిపుచ్చుకునేందుకు మాదిగ సమాజంలో విద్య, ఉద్యోగాలపై విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరమన్నారు. ఈ దిశగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని సూచించారు. అలాగే, రాబోయే జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి మాదిగ పల్లెలో ఘనంగా నిర్వహించాలని, ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాలు ఎగురవేయాలని నిర్ణయించారు. ఇంకా గ్రామ కమిటీలు, జెండా దిమ్మలు లేని ప్రాంతాల్లో ఈ నెల 25వ తేదీ నుండి 40 రోజులపాటు ప్రత్యేక కార్యక్రమంగా ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మల నిర్మాణం చేపట్టాలని తీర్మానించారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మాలపల్లి మన్యం మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ, ఎంఎస్ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి పరుషరాముడు మాదిగ, ఎమ్మార్పీఎస్ వనపర్తి మండల అధ్యక్షులు మచ్చ తిరుపతి మాదిగ, చిన్నంబావి మండల అధ్యక్షులు దేవని రమేష్ మాదిగ, పెద్దమందడి మండల కన్వీనర్ వెంకట్ రాములు మాదిగ, ఆత్మకూర్ మండల ఉపాధ్యక్షులు కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా నాయకులు వర్మ మాదిగతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్, పబ్లిక్ టాయిలెట్స్ శంకుస్థాపన చేసిన నిర్మాణానికి నోచుకోకపోవడానికి కారణం ఏమిటి ?

**అధికారులు స్పందించకపోతే ఉద్యమిస్తామని గిరిజన సంఘం**

**భద్రాద్రి జిల్లా నాయకులు బానోత్ మధు డిమాండ్**

**జూలూరుపాడు: మే 17 ( తెలంగాణ వాణి ప్రతినిధి ):**
జూలూరుపాడు మండల కేంద్రంలోని ఎంతోకాలంగా ప్రజలు, ప్రయాణికులు, విద్యార్థిని విద్యార్థులు, ప్రధానంగా మహిళలు పబ్లిక్ టాయిలెట్స్ మరియు బస్ షెల్టర్ లేక భానుడి సెగకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు, అలాగే శంకుస్థాపన చేసి ఐదు ఆరు నెలలు కావల్సిన పనులు ప్రారంభించకపోవడానికి కారణం ఏమిటి? రెండుసార్లు శంకుస్థాపన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు అప్పట్లో ఉన్న లావుడియా రాములు నాయక్, అలాగే ప్రస్తుత శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ శంకుస్థాపన చేసిన కూడా నిర్మాణానికి నోచుకోకపోవడం వసనార్థకంగా మారిందని తెలిపారు. వెంటనే పనులను ప్రారంభించక పోతే ఉద్యమిస్తామని అధికారులను అలాగే ప్రజాప్రతినిధులను మానవత్ మధు డిమాండ్ చేశారు. పలుమార్లు ఎమ్మార్వో, ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదంటూ, శంకుస్థాపనలకే పరిమితమయ్యాయని పనులు మాత్రం జరగకపోవడం చాలా బాధాకరమైన మండల కేంద్రంలోని ప్రభుత్వానికి సంబంధించిన సుమారు రెండు కుంటలు భూమి కూడా ఉందని ప్రతిరోజు ప్రజలు తమ అవసరాల నిమిత్తం వస్తూ ఉంటూ తీవ్ర ఎండల భారుణ పడుతున్నారని



తెలిపారు. వర్షాలు వస్తే కనీసం నిలబడి బస్సు ఎక్కే పరిస్థితులు లేవని తెలిపారు. ఒకవైపు బస్ షెల్టర్, మరోవైపు పబ్లిక్ టాయిలెట్స్ కనీసం ఇప్పటికైనా అధికారులు స్పందించి శంకుస్థాపన చేసిన పనిని వెంటనే ప్రారంభించి ప్రజలకు న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. శంకుస్థాపన చేసినప్పటికీ కాగితాలకే పరిమితం అవుతున్నాయి తప్ప కొంచమైన మట్టి తీసిన పాపాన లేదు అధికారులు ఆ కొద్దీ సేపే హడావుడి చేస్తున్నారు కానీ తాత్కాలిక కనీసం పనులు కూడా నిర్మించా లేకపోవడం బాధాకరమని తెలిపారు. ఇప్పటికైనా స్థానిక వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దీనిపై దృష్టి సాధించాలని వెంటనే పబ్లిక్ టాయిలెట్స్, బస్ షెల్టర్ నిర్మాణ పనులు ప్రారంభించేలా కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నట్లు మధు తెలిపాడు. ఇలా సంవత్సరాలు శంకుస్థాపన చేసిన పనులను వదిలిపెట్టి ప్రజలు కూడా మరిచిపోయేలాగా అధికారులు స్పందిస్తున్నట్లు అలాగే శంకుస్థాపనకే కాకుండా నిర్మాణానికి దారి తీసేలా పనులు నిర్వహించాలని లేకపోతే ఆందోళన చేపడుతామని డిమాండ్ చేశారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్.**

**కొమురవెల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి) మే .17**
పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని సిపిఎం పార్టీ కొమరవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కొమురవెల్లి పోలీస్ బొమ్మ వద్ద రాస్తారోకో చేసి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు .అనంతరం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ మాట్లాడుతూ .కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రోజురోజుకు నిత్యవసర వస్తువు ధరలను పెంచుతూ పేద మధ్యతరగతి ప్రజలపై అధిక భారం మోపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ను పెంచడం వలన నిత్యవసర సరుకుల ధరలు పెరగడంతో పాటు రవాణా చార్జీలు కూడా పెరుగుతాయని దీంతో పేద మధ్యతరగతి ప్రజలు ఇబ్బందుల పాలు అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు . బడా కార్పొరేట్లకు అనేక రాయితులు ఇచ్చి పేద మధ్య తరగతి ప్రజలపై అనేక భారాలు వేస్తూ వారి నడ్డి విరుస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఐదు రాష్ట్రాల ఎన్నికల ముగియగానే కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను రూపాయలు 993



పెంచడంతో వాణిజ్య సిలిండర్ ధర 3100 చేరుకున్నదని గృహ అవసరాల గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచడం అలాగే పెట్రోల్ డీజిల్ పై మూడు రూపాయలు పెంచడం జరిగిందని అసలే నిత్యవసర సరుకుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ గ్యాస్ ధరలతో ప్రజల మీద మూలిగే నక్కపై తాటి పండు పడ్డచందంగా ఉందని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సార్ల యాదయ్య తాడూరి ప్రశాంత్ ఆరుట్ల రవీందర్ లింగంపల్లి మల్లయ్య తాడూరి నరేష్ తాడూరి దాసు పాకనాటి బాలుతాడూరి భరత్ కుమార్ కానుగుల రాజు గాంధారి శ్రావణ చారి ఆరుట్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు

## సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 108 అంబులెన్స్‌ను తిరిగి కేటాయించాలి

### సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ కు గ్రామస్తుల వినతి



**చర్ల, మే 17 (తెలంగాణ వాణి)**

సత్యనారాయణపురం రైతు వేదికలో ఆదివారం నిర్వహించిన సీతారామ ప్రాజెక్ట్ భూనిర్వాసితుల రైతుల సమావేశం సందర్భంగా భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠను కలిసి సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించిన 108 అంబులెన్స్‌ను తిరిగి కేటాయించాలని ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబు ఆధ్వర్యంలో గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దానవాయిపేటకు చెందిన రూంజా రాజా మాట్లాడుతూ సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అనేక ఏజెన్సీ గ్రామాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం 108 అంబులెన్స్ లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రులకు తరలించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని 108 వాహనాన్ని తిరిగి సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయించాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబు, ఇందల రమేష్, రూంజా రాజా, అల్లి ఉమామహేష్, సాంబయ్య, ప్రవీణ్, సురేష్, ఆర్. కొత్తగూడెం, సత్యనారాయణపురం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన చామల మరియు వేముల



**నకిరేకల్ : మే 17 (తెలంగాణ వాణి)**

నకిరేకల్ పట్టణానికి చెందిన ఏవీఎం విద్యా సంస్థల అధినేత కందాల పాపిరెడ్డి గారి సతీమణి కందాల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా నకిరేకల్ శాసనసభ సభ్యుడు, ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం మరియు భువనగిరి పార్లమెంటు సభ్యుడు శ్రీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. లక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఆర్ట్స్ కళాశాలలో గుడ్డ సంచుల పంపిణీ



**హనుమకొండ, మే 17 (తెలంగాణ వాణి)**

పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గుడ్డ సంచుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల్లో ప్లాస్టిక్ వల్ల కలుగుతున్న పర్యావరణ కాలుష్యంపై అవగాహన పెంపొందించేందుకు గుడ్డతో తయారుచేసిన సంచులను పంపిణీ చేసినట్లు ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ శ్రీదేవి తెలిపారు. ప్లాస్టిక్ సంచుల వినియోగం భూమి, జల వనరులు, జీవ వైవిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితమైన గుడ్డ సంచులను వినియోగంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీలత, డాక్టర్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక బాధ్యతతో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో చైతన్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని గుడ్డ సంచుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థులకు నగదు బహుమతి అందించిన కలెక్టర్ శ్రీహర్ష



**ధర్మారం :మే 17 (తెలంగాణ వాణి )**

ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ లో జిల్లా స్థాయిలో 991 మార్కులు సాధించి జిల్లాలో మొదటి ర్యాంకు సాధించిన సింధుజ కు పదివేల నగదు బహుమతి తో పాటు ప్రశంస పత్రాన్ని కలెక్టర్ కోయ శ్రీహర్ష అందించారు. అదేవిధంగా క్రీడల లో జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన జె త్రిషకు కలెక్టర్ పదివేల నగదు తో పాటు ప్రశంస పత్రాన్ని అందించారు. దీనితోపాటు పదవ తరగతిలో మొదటి రెండు స్థానాలు సాధించిన సంజన, సౌమ్య కు ప్రశంస పత్రంతోపాటు బహుమతిఅందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష ధర్మారం ఆదర్శ పాఠశాల విద్యార్థులను ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ విజయరమణ రావు, ఎంఈఓ ప్రభాకర్,ఎస్ జి ఎఫ్ పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి కే లక్ష్మణ్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ నాయుడుకు ఘన సన్మానం

**"ఓ సాధారణ నాయకుడిగానే ప్రజల్లో ఉంటాను": విజయ్ నాయుడు**

**చర్ల, మే 17 (తెలంగాణ వాణి)**

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్ నాయుడుకు ఆదివారం చర్ల మండల కేంద్రంలో ఘన సన్మానం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు, పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా తీర్చిదిద్దారు.

**కీలక అంశాలు:**

తొమ్మిది గ్రామపంచాయతీల సర్పంచ్‌లు ప్రత్యేక సత్కారం చేశారు.
సభలో పార్టీ నాయకులు విజయ్ నాయుడిని ప్రజల మధ్య కృషి చేస్తున్న నాయకుడిగా ప్రశంసించారు.
విజయ్ నాయుడు భావోద్వేగంగా ధన్యవాదాలు తెలిపారు; పదవి బాధ్యత మాత్రమే అని పేర్కొన్నారు.

**గౌరవసభలో ప్రత్యేక క్షణాలు:**

తొమ్మిది గ్రామపంచాయతీల సర్పంచ్‌లు శాలువాలు, పూలమాలలతో విజయ్ నాయుడిని సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమం సమయంలో ప్రజల హాజరు బలం చూపుతూ, ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

**నాయకుల ప్రసంగాలు:**

జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళి మాట్లాడుతూ విజయ్



నాయుడు విద్యార్థి నాయకుడి నుంచి ఈ స్థాయికి ఎదిగిన నాయకుడని కొనియాడారు. మండలంలో రానున్న ఎంపీటీసీ జెడ్పిటిసి ఎలక్షన్ల నేపథ్యంలో మండలంలోని గ్రామ గ్రామాన కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతూ పార్టీ విజయానికి కృషి చేయాలని విజయ నాయుడుకి సూచించారు. అనంతరం మిగిలిన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ విజయ్ నాయుడు పార్టీ బలోపేతం కోసం నిరంతరం ప్రజల మధ్య తిరుగుతూ సమస్యలు తెలుసుకుని పనిచేస్తున్నారని చెప్పారు. వెంటనే స్పందించే, అందరికీ అందుబాటులో ఉండే నాయకుడని ఆయన గుర్తింపు పొందారని వారిలో చాలామంది అభిప్రాయం తెలిపారు.

**విజయ్ నాయుడి స్పందన:**

సన్మానం సమయంలో భావోద్వేగానికి గురైన విజయ్ నాయుడు తనపై చూపుతున్న అభిమానానికి, విశ్వాసానికి ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. "పదవి అనేది బాధ్యత మాత్రమే... ప్రజల ప్రేమే నాకు అసలైన బలం. నేను ఎప్పటికీ ఓ సాధారణ కార్యకర్తగానే ప్రజల్లో ఉంటాను" అని సంభాషించారు.

**పత్యేక ధన్యవాదాలు:**

ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, పీసీసీ జనరల్ సెక్రటరీ నల్లపు దుర్గ ప్రసాద్‌లకు విజయ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రాతినిధ్య జాబితా:**

జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళి, లంక రాజు, ముమ్మినేని అరవింద్, ఆలం ఈశ్వర్, కాపుల నాగరాజు, తోటమల్ల రవి, బ్రహ్మానంద రెడ్డి, మరియు మండల స్థాయి నాయకులు, యువజన నేతలు, మహిళా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు గ్రహీతలకు రాం సాగర్ గ్రామంలో ఘన సన్మానం

**కొమురవెల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి) మే.17**

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని రాం సాగర్ గ్రామానికి చెందిన తాడూరి ఆనంద్, తాడూరి పరుశరాములు దళిత రత్న అవార్డు పొందిన సందర్భంగా వారి స్వ స్తలమైన రాం సార్ గ్రామానికి చేరుకొని ఎల్లమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు అర్పించి అనంతరం రాం సాగర్ గ్రామ పంచాయతీ వద్ద ఏర్పర్చిన ఆత్మీయ సమ్మేళన సభకు హాజరైనారు అనంతరం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. రాం సాగర్ గ్రామ వాస్తవ్యులు తాడూరి ఆనంద్, తాడూరి పరుశరాములు ఇద్దరూ పలు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ 'సేవే లక్ష్యం'గా ముందుకు సాగుతున్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించి పరిష్కరిస్తుండటంతో వారి సేవలను గుర్తించి ప్రభుత్వం దళిత రత్న అవార్డుకు ఎంపిక చేసింది.

అవార్డు ప్రదానం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఎస్సీ సుదర్శన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. రాం సాగర్ గ్రామంలో సన్మానం: అవార్డు పొంది గ్రామానికి చేరుకున్న ఆనంద్, పరుశరాములుకు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించి పూలమాల వేసి ఘనంగసన్మానించారు. గ్రామస్తుల "మా గ్రామానికి చెందిన ఇద్దరు ఒకేసారి దళిత రత్న అవార్డు పొందడం మాకు గర్వకారణం. వారి సేవలు యువతకు స్ఫూర్తి" అని గ్రామ సర్పంచ్ అన్నారు. అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ "ఈ గుర్తింపు మా బాధ్యతను మరింత పెంచింది. ఇకపై మరింత సేవ చేస్తాం" అని తెలిపారు. రాం సాగర్ గ్రామ





ప్రజలు దళితరత్న పొందిన తాడూరి ఆనంద్, తాడూరి పరుశరాములు లను రాం సాగర్ గ్రామ ప్రజలు వారిని ఆదర్శంగా తీసుకొని రాం సాగర్ గ్రామంలో యువత ముందుకు నడవాలని కొనియడారు. ఎక్కడో మారుమూల గ్రామంలో జన్మించి రవీంద్రభారతిలో అవార్డు అందుకునే స్థాయికి ఎదిగిన వారి ఇరువురిని రాంసాగర్ గ్రామ ప్రజలు శాలువాతో సత్కరించి అభినందించారు. వారు వారి జీవితంలో మరెన్నో ఉన్నత పదవులలో అలంకరించి రాంసాగర్ గ్రామానికి పేరు ప్రఖ్యాతులను తేవాలని ప్రజలందరూ వారి కుటుంబాలను ఆశీర్వదించారు. రాం సాగర్ గ్రామంలో దళిత రత్న పొందిన ఇరువురిని సన్మానించడం రాంసాగర్ గ్రామ ప్రజలకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈనాటి యువతకు ఈ ఇరువురు స్ఫూర్తిదాతగా ఉండాలని వారి అడుగుజాడల్లో నడుస్తూ వారి ద్వారా సలహాలు సూచనలు తీసుకొని రాంసాగర్ గ్రామం నుంచి మరిద్దరుకో పదవులు పొందడానికి అవకాశం కల్పించాలని వారు కోరారు. అంబేద్కర్ కొందరు వారు కాదని అందరివారని వారి సేవలను ఈ సభలో జ్ఞాపకం చేసుకుంటూ గ్రామానికి విచ్చేసిన దళితరత్న పొందిన యువకుల ను మరియు గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాల నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏఐసీసీ ఎస్.సి జనరల్ సెక్రెటరీ సుదర్శన్. రాంసాగర్ గ్రామ

సర్పంచ్ అక్కేనపల్లి రాజ్యాలక్ష్మి మల్లారెడ్డి, ఉప సర్పంచ్ ఏసిరెడ్డి మల్లారెడ్డి, వార్డు సభ్యులు : గంగుల ఐలయ్య, చింతల కర్ణాకర్, పాకనాటి కిషన్, గుజ్జ రాజయ్య, తాడూరి రమేష్,కమిటీ సభ్యులు తాడూరి మహేందర్, తాడూరి ఆనందం, తాడూరి రాజయ్య, తాడూరి పరశురాములు, తాడూరి సలీం, తాడూరి భాస్కర్, తాడూరి రవి, తాడూరి చంద్రం, తాడూరి బాబు, రాజలింగం తాడూరి శ్రీనివాస్ తాడూరి గణేష్, అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అక్కేనపల్లి ప్రవీణ్ రెడ్డి, అక్కేనపల్లి యాదవ రెడ్డి, గంగుల మధు, గుండా చంద్రమౌళి, దాసరి శ్రీనివాస్, పాక నాటి మల్లయ్య, చింతల నాగమల్లు, గ్రామ మహిళలు గ్రామ పెద్దలు గ్రామ యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వ్యక్తిగత జాగ్రత్తలతోనే సైబర్ నేరాల ప్రమాదాలకు అడ్డుకట్ట

**హసన్ పర్తి:మే 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

సైబర్ క్రైమ్,రోడ్డు ప్రమాణా లు,మాధక ద్రవ్యాల అలవా టు నేరాలు నివారించాలంటే వ్యక్తిగత జాగ్రత్తలే ముఖ్యమ ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. హసన్ పర్తి మండల కేంద్రంలో ని ప్రభుత్వ పాఠశాల ఆవరణ లో నిర్వహించిన పోలీసు జాగృతి బృందంచే నిర్వహిం చిన అవగాహన కార్యక్రమం లో కమిషనర్ ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో వ్యక్తుల యొక్క నిర్లక్ష్యం వలన జరుగుతున్న ప్రమాదాలు నివారించవచ్చని పేర్కొన్నారు. హెల్మెంట్,సీట్ బెల్ట్,సరైన మార్గం లాంటి వాటిని పాటించినట్లయితే మన ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలను కూడా కాపాడవచ్చు అని సూచించారు. తల్లిదండ్రులు నిశితంగా పిల్లలను మత్తు మందుకు



అలవాటు కాకుం డా గమనిస్తూ ఉండాలని ఏదైనా ప్రమాదం అనిపిస్తే 100కు డయల్ చేసి సమాచా రం ఇవ్వాలని తెలిపారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలు అత్యాశలకు పోకుం డా ఉచితంగా ఏది రాదని పరిచయం లేని వ్యక్తులు ఓటిపి గాని ఏటీఎం కార్డ్ గాని అడుగుతే ఇవ్వకూడదు అని తెలిపారు. అంతే కాకుండా తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. అనంతరం తీపి ధార కవిత ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ చైన్ స్నాకింగ్,దొంగతనాలు, డ్రగ్స్ కు అలవాటు పడిన వ్యక్తులు చేసే పనులపై ప్రజలకు వివరించారు. పోలీసు జాగృతి కళాబృందం చే ప్రదర్శించిన నాటకాలు పాటలు ప్రజలను ఎంతోగానో ఆకట్టుకున్నాయి. అనంతరం రాష్ట్రస్థాయిలో మార్పులు సాధించిన పాఠశాల విద్యార్థు లను సిపి ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆకునూరి మహేందర్,ఎస్ఐలు దేవేందర్,సుజిత్ రెడ్డి, రవి,ఆచార్య ఎస్సైఐ జితేందర్ రెడ్డి గ్రామ సర్పంచులు ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

- **ప్రభుత్వ బడుల్లో కార్పొరేట్‌కు దీటుగా వసతులు**
- **విప్ ఆది శ్రీనివాస్**

**రాజన్న సిరిసిల్ల,మే 17 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**

తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం విద్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ముందుకుసాగుతోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.' 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి ప్రారంభమైన విద్యాశాఖ వారోత్సవాల ముగింపు వేడుకలు ఆదివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు ఆలపించిన 'జయ జయహే తెలంగాణ' గీతం వారు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు సదస్సును విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు, స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో రాణించిన మొత్తం 11 మంది విద్యార్థులకు రూ. 1 లక్ష నగదు ప్రోత్సాహకాలను,




ప్రశంసా పత్రాలను విప్, కలెక్టర్ చేతుల మీదుగా అందజేసి అభినందించారు. అలాగే విధుల్లో నిబద్ధత చాటుతూ, బడికి అత్యంత తక్కువ సెలవులు తీసుకుని క్రమం తప్పకుండా హాజరైన ఉపాధ్యాయులను ఈ వేదికపై ఘనంగా సన్మానించారు.

**కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్య:**

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం విద్యకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని, రాబోయే బడ్జెట్‌లో విద్య కోసం 15 శాతం నిధులు



కేటాయించనున్నట్లు ప్రకటించారని గుర్తుచేశారు. విద్యార్థుల తల్లి దండ్రులలో నమ్మకం పెంపొందించేలా ప్రభుత్వ బడులలో కార్పొరేట్‌కు దీటుగా నాణ్యమైన బోధన, వసతులను కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచామని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే 10 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసిందని, బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియను పూర్తి చేసిందని వెల్లడించారు. భవిష్యత్తు అవసరాల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీ, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను మంజూరు చేసినట్లు తెలిపారు. 'తెలంగాణ పబ్లిక్ స్కూల్స్' ద్వారా డే స్కాలర్ విధానంలో విద్యార్థులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ అందిస్తూ బస్సుల్లో ఉచితంగా రవాణా సదుపాయం కల్పిస్తున్నామని, దీనివల్ల డ్రాపౌట్లు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి:**

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ మార్చి 6న ప్రారంభమైన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా జూన్ 12 వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామాల్లో పారిశుధ్య పనులు, వైద్యారోగ్య శాఖ ద్వారా రెసిడెన్షియల్ పాఠశాలల్లో 6 రకాల ప్రత్యేక నిపుణులతో వైద్య పరీక్షలు, డ్రైవర్లకు కంటి పరీక్షలు విజయవంతంగా నిర్వహించామని వివరించారు. ఈ వారోత్సవాల సందర్భంగా జిల్లాలో సైన్స్ ల్యాబ్ లు, అదనపు తరగతులు, ఇంకుడు గుంతలను ప్రారంభించామని, విద్యార్థులకు రెమెడీయల్ తరగతులు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల్లో అద్భుతమైన వసతులు, ప్రతిభ గల టీచర్లు ఉన్నారని, విద్యార్థులు క్రమం తప్పకుండా దినపత్రికలు, పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల వివరాలతో కూడిన ఫ్లెక్సీలను ఆయా విద్యాసంస్థల్లో ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘనమైన ముగింపు వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ స్వరూప రెడ్డి, జిల్లా విద్యాధికారి (డీఈఓ) జగన్ మోహన్ రెడ్డి, వివిధ మండలాల ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడ ప్రెస్ క్లబ్ టీయూడబ్ల్యూజే (హెచ్-143) నూతన అధ్యక్షునిగా కొలిపాక నర్సయ్య ఏకగ్రీవ ఎన్నిక

**వేములవాడ,మే 17 (తెలంగాణ వాణి ప్రతినిధి) :**



ఆధ్యాత్మిక క్షేత్రమైన వేములవాడ ప్రెస్ క్లబ్ టీయూడబ్ల్యూజే (హెచ్-143) నూతన బాధ్యుల ఎన్నిక ఏకగ్రీవంగా ముగిసింది. ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షునిగా సీనియర్ జర్నలిస్ట్ కొలిపాక నర్సయ్యను క్లబ్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత కొన్ని రోజులుగా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికపై జరుగుతున్న చర్చలకు, ఉత్కంఠకు తెరదించుతూ, జర్నలిస్టులందరి సమక్షంలో ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరగడం విశేషం. ?ఆదివారం వేములవాడ పట్టణంలో నిర్వహించిన ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో ఈ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. క్లబ్‌లోని సీనియర్, జూనియర్ జర్నలిస్టులందరూ ఏకతాటిపైకి వచ్చి, ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా కొలిపాక నర్సయ్య నాయకత్వాన్ని బలపరిచారు. జర్నలిజంలో ఆయనకున్న సుదీర్ఘ అనుభవం, అందరితో కలుపుగోలుగా ఉండే తత్వం ప్రెస్ క్లబ్ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని సభ్యులు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.?అధ్యక్షునిగా ఎన్నికైన అనంతరం కొలిపాక నర్సయ్యకు సహచర విలేకరులు ఘనంగా సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న వేములవాడ జర్నలిస్టులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడ ప్రెస్ క్లబ్ కీర్తి ప్రతిష్టలను మరింత ముందుకు తీసుకెళ్తానని, వేములవాడలోని జర్నలిస్టుల సంక్షేమమే నా ప్రథమ కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. క్లబ్ సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ, క్లబ్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని చెప్పారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల వంటి మౌలిక సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.?వేములవాడ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షునిగా కొలిపాక నర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల వేములవాడలోని రాజకీయ నేతలు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. నర్సయ్య నాయకత్వంలో వేములవాడ ప్రెస్ క్లబ్ మరింత బలోపేతం కావాలని, ప్రజా సమస్యలపై విలువల పరంగా వార్తలు రాస్తూ, సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలని పలువురు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ మీడియా జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సూర్యాపేటలో ఘనంగా జిల్లాస్థాయి విద్యావిజయోత్సవం



**సూర్యాపేట జిల్లా మే 17 (తెలంగాణ వాణి జిల్లా బ్యూరో)**

సూర్యాపేట జిల్లా లోప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేసిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వచ్చే ఏడాది ప్రభుత్వ బడుల్లో 10శాతం అడ్మిషన్లు పెంచడమే లక్ష్యం,తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నిర్వహించిన విద్యా వారోత్సవాలు ఆదివారం ముగిశాయి. చివరి రోజు సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాస్థాయి విద్యా విజయోత్సవం సంబరాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, మరియు క్రీడా (స్పోర్ట్స్), విభాగాల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా కలెక్టర్ ఘనంగా సత్కరించారు. ప్రతి విభాగంలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు రూ. 10,000 నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. విద్యార్థులు విద్య యొక్క ఆవశ్యకతను గుర్తించి, భవిష్యత్తులో వచ్చే ఆధునిక అవకాశాలను అందిపుచ్చు కోవాలని పిలుపునిచ్చారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా నైపుణ్యాలను పెంచుకోవాలని, క్రమశిక్షణ, ఏకాగ్రతతో కూడిన పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు పాఠశాల విద్యాశాఖను కలెక్టర్ అభినందించారు. ఇదే ఉత్సాహంతో వచ్చే విద్యా సంవత్సరానికి గానూ 'బడిబాట' కార్యక్రమంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో కనీసం 10 శాతం కొత్త అడ్మిషన్లను పెంచేలా ఉపాధ్యాయులందరూ ప్రత్యేక కార్యాచరణ రూపొందించు కోవాలని ఆదేశించారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కే. అశోక్, డీఐఈవో సులోచన రాణి, సెక్టోరియల్ అధికారులు హరికృష్ణ, సూర్యనారాయణ, పూలన్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వనమాల వెంకటేశ్వర్లుతో పాటు వివిధ మండలాల ఎంఈఓలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్నీ రంగాల్లో రాణించి పుట్టిన గడ్డకు వన్నె తేవాలి

**పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు**



**పాల్వంచ (తెలంగాణ వాణి)**

ఈ నెల 9,10 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ టోర్నమెంట్ లో పాల్వంచ 2వ డివిజన్ ప్రశాంతి నగర్ కాలనీలో నివాసముంటున్న బొమ్మా రోజస, బొమ్మా తాన్వి సోదరీమణులు వివిధ విభాగాల్లో ప్రథమ బహుమతులు పొంది, బంగారు పతాకం సాధించి, జాతీయ స్థాయికి ఎంపికైయ్యారు. వీరు తమ తల్లితండ్రులతో కలిసి పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహానికి వెళ్లి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా కొత్వాల, సతీమణి, 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు విజేతలను, వారి తల్లి తండ్రులను శాలువా, బొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సోదరీమణులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి, బంగారు పతకాలు సాధించి, జాతీయ స్థాయికి ఎంపిక కావడం పాల్వంచ ప్రాంతానికే గర్వకారణమన్నారు. చిన్నారుల తల్లితండ్రులు బొమ్మా స్రవంతి, బొమ్మా రామ్ కిరణ్ శిక్షణనిచ్చిన పాల్వంచ ఎక్స్ ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కోచ్ కొనే సూరిబాబు లను కొత్వాల అభినందించారు. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, 327 యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మజీద్, సతీష్, మల్లేష్, నరేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న గోశాలకు 65 ట్రాక్టర్ల ఎండు గడ్డి అందజేత

**వేములవాడ,మే 17 (తెలంగాణ వాణి ప్రతినిధి) :**





వేములవాడలోని ప్రసిద్ధ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో ఉన్న తిప్పాపురం గోశాలకు భక్తులు, రైతులు భారీ విరాళాన్ని అందజేశారు. పెద్దపెల్లి జిల్లా కనుకుల, మారుతినగర్, రామునిపల్లి, తొగర్రాయి ప్రాంతాలకు చెందిన 'జానకిరామ్ ట్రాక్టర్ ఓనర్ డ్రైవర్ అసోసియేషన్' సభ్యులు ఈ ఏడాది ఏకంగా 65 ట్రాక్టర్ల ఎండు గడ్డిని గోశాలకు విరాళంగా అందించి తమ అపారమైన భక్తిని చాటుకున్నారు. గత ఐదేళ్లుగా ఈ రైతులు గోశాలకు నిరంతరంగా సేవలు అందిస్తుండటం విశేషం. మొదట కేవలం 10 ట్రాక్టర్లతో ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమం, క్రమంగా పెరుగుతూ గత సంవత్సరం 45 ట్రాక్టర్లకు, ఈ ఏడాది అత్యధికంగా 65 ట్రాక్టర్ల ఎండు గడ్డి విరాళానికి చేరుకుంది.ఈ విరాళాన్ని రైతులు దేవస్థానం డీఈఓ భాస్కర శర్మకు ఘనంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, గోశాల పర్యవేక్షకులు విజయ్, గోశాల జూనియర్ అసిస్టెంట్ గొట్టం రవి, ఆలయ ఉద్యోగులు మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు విరాళం అందించిన రైతులకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి సత్కరించారు.దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి మాట్లాడుతూ గోశాలకు ఎండు గడ్డి, పచ్చగడ్డి, కూరగాయలు, పండ్లు, ఫలాలు తీసుకొచ్చి గోవుల ఆకలి తీరుస్తున్న భక్తులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హిందూ సంప్రదాయంలో గో సేవ ఎంతో పుణ్యప్రదమైందని, గోవులకు ఆహారం పెట్టడం ద్వారా అపారమైన పుణ్యం లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. రాజన్న గోశాలకు సేవ చేయాలనుకునే భక్తులు ఎవరైనా నేరుగా గోశాలకు వచ్చి తమ వంతు సహాయాన్ని, విరాళాలను అందించవచ్చని ఈవో రమాదేవి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌస్ పాషా డిమాండ్**

**లక్ష్మీదేవిపల్లి (తెలంగాణ వాణి) ొ**

కంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డగోలుగా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌస్ పాషా ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలపై అదనంగా మూడు రూపాయలు పెంచడం అత్యంత దుర్మార్గానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఈ ధరల పెంపును కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నమన్న ఆయన "ఇప్పటికే ద్రవ్యోల్బణంతో అల్లాడుతున్న సామాన్యుడిపై కేంద్ర ప్రభుత్వం మరోసారి ధరల భారాన్ని మోపిందని విమర్శించారు. డీజిల్, పెట్రోల్ ధరల పెరుగుదల వల్ల రవాణా ఖర్చులు పెరిగి, నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెరిగిన ధరల వల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని, నిరుపేద కుటుంబాలు బ్రతికే పరిస్థితి లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం



సామాన్య ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, ఇలా ధరలు పెంచుకుంటూ పోతే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి, పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించు కోవాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గౌస్ పాషా స్పష్టం చేశారు.

# పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలపై బగ్గుమన్న ప్రజా సంఘాలు

- **సిపిఐ ఎంఎల్ మాస్ లైన్,**
- **టియుసిఐల నిరసన ర్యాలీ**

**కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)**

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, టి యు సి ఐ ల ఆధ్వర్యంలో ఆదివారం ఆటో ట్రాలీకి తాడు కట్టి లాగి నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐంల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం. డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్. ఉపాధ్యక్షుడు గోపాలరావు లు మాట్లాడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం 5 రాష్ట్రాల ఎన్నికల తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలను సామాన్యుడు నిద్రలేచేసరికి భారీగా పెట్రోల్, డీజిల్ పై,, 3.. రూపాయలు పెంచి అమల్లోకి తెచ్చి వాహనదారులకు భారీ షాక్ ఇచ్చినదని ఆరోపించారు.ఆయిల్ కంపెనీలు పశ్చిమాసియా యుద్ధం సంక్షోభం నేపథ్యం.. హార్మోజ్ జల సంధి మూసివేత కారణాలు చెబుతున్నప్పటికీ,, 2014లో బిజెపి నరేంద్ర మోడీ



ప్రభుత్వం అధికారంలో కి వచ్చేనాటికి లీటరు పెట్రోలు రు.70 ఉండగా.. 2026 నాటికి రు.114, డీజిల్ రు. 60 ఉండగా.. రు.98 పెంచిందని, ఈ 12 సంవత్సరాల కాలంలో రు. 25.30 కోట్ల భారత దేశ ప్రజలపై భారం వేసిందని విమర్శించారు. 145 కోట్ల ప్రజలపై, వ్యవసాయ రంగం, రవాణా, తదితర రంగాలపై ఆర్థిక భారం మోపి నిత్యావసర ధరలు మరింత పెరగడానికి దోహదం చేసి సామాన్యుడి జీవితం ఖరీదుగా మారిన పరిస్థితి నెలకొందన్నారు. యుద్ధం రాక మునుపు అమెరికా దేశ అధ్యక్షుడు ట్రంప్.. రష్యా వద్ద ముడిచమురు కొనవద్దని నిర్బంధ ఆంక్షలు వేసి, దేశ సార్వభౌమాధికారానికి భంగం కలిగేటట్లు వ్యవహరించిన ట్రంప్ పై..మోడీ మౌనం దేనికి సంకేతాలో అర్థం చేసుకోవాలని వ్యాఖ్యానించారు. ట్రంప్ నిర్బంధ ఆదేశాలతో చమురు దిగుమతి వలన భారత దేశ ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టి ప్రజలపై మరింత ఆర్థిక భారం మోపిదని ఆరోపించారు. రానున్న కాలంలో పాకిస్తాన్ లాంటి ఆర్థిక పరిస్థితి రావచ్చని నిపుణులు సూచిస్తున్నారని వివరించారు.దీని వలన నిత్యావసర ధరలు మరింత పెరగడానికి దోహదపడతాయి ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ వేసిన పన్నుల భారాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతే విధంగా ప్రజలంతా వ్యతిరేకించాలని, . పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎం రాజశేఖర్. బైరి వెంకన్న. శీను. పిఓడబ్ల్యూ నాయకురాలు జ్యోతి. నరసింహారావు. మంగమ్మ. పాల్గొన్నారు.

# మోడీది స్వదేశీ నినాదం విదేశీ వ్యామోహం

- **సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**
- **పొదుపు సూత్రాలు ప్రజలకేనా ప్రధాన మంత్రికి వర్తించవా**
- **ఎట్రోల్, డీజిల్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ సిపిఎం నిరసన**

**కొత్తగూడెం (తెలంగాణ వాణి)**

ప్రధానమంత్రి మోడీది స్వదేశీ నినాదం విదేశీ వ్యామోహం అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను నిరసిస్తూ ఆటో కి తాడు కట్టి లాగుతూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోడీ తాను వేసుకునే కోర్టు తాగే నీళు చేతులు పెట్టుకునే వాచి విదేశీ వాడుతూ ప్రజలకు మాత్రం స్వదేశీ నినాదం ఇస్తున్నారని మోడీ గారి స్వదేశీ నినాదం పొదుపు సూత్రాలు సామాన్య ప్రజలకేనా ఆయనకు వర్తించవా అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి చెబుతున్న పొదుపుమంత్రంలో దేశాభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ప్రభావం ప్రజలపై నేరుగా పడుతుందనీ, గ్యాస్ ధరల పెంపుతో ఇప్పటికే అనేక పరిశ్రమలు మూతపడి కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో గ్యాస్ ధరలను రెండు దఫాలుగా పెంచిందని విమర్శించారు. ఈ ధరల పెంపు దేశ ఆర్థిక వ్యవస్థపైనా, సామాన్య ప్రజానీకంపైనా



తీవ్ర భారాన్ని మోపుతుందని తెలిపారు.ఇరాన్- అమెరికా, ఇజ్రాయిల్ మధ్య యుద్ధం జరుగుతున్నది కాబట్టి పొదుపు చర్యలు చేపట్టాలని ప్రధాని మోడీ చూపడం విడ్డూరంగా ఉందన్నారు. తాము అప్పుడే చెప్పామనీ పొదుపుమంత్రం చెప్పి పొదుపు పాటించట్లేదు కాదు కాబట్టి ధరలు పెంచుతామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నేరం చేసేవాడు ఒకడైతే ప్రజలకు శిక్ష? వేసే పరిస్థితి నేడు నెలకొందని తెలిపారు. అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధం ఆగితే ఈ ధరలు పెంచాల్సిన అవసరం ఉండదన్నారు. అయితే, ప్రధాన మంత్రి మోడీ యుద్ధ నివారణ చర్యలు తీసుకోకుండా, అమెరికాకు దాసోహం అయిపోయి ట్రంప్‌కు సాష్టాంగ నమస్కారం చేస్తూ ప్రజలు మాత్రం ధరల భారాలను భరించాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అంతకుముందు పొదుపు చర్యలు కనిపించలేదా? అని ప్రశ్నించారు. యూరియాను మానేయండి..విదేశీ ప్రయాణాలు ఆపండి...బంగారం కొనకండి.. ఆఫీసులకు వెళ్లకుండా వర్క్‌ఫ్రమ్ హోం చేయండి అనటం సరిగాదనీ, అవన్నీ చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థ ఏం కావాలని ప్రశ్నించారు. ఉత్పత్తి దెబ్బతిన్న తర్వాత దేశ అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. యుద్ధం చేస్తున్న వారికి మద్దతిచ్చేలా మోడీ విదేశీ పర్యటనలు ఉంటున్నాయని విమర్శించారు. అమెరికాకు దాసోహం అనడం వల్లనే ఈరోజు ఇరాన్ నుండి హార్మోస్ జల సంధి ద్వారా రావలసిన పెట్రోల్ డీజిల్ రవాణా ఆగిపోవడం వలన ప్రజలపై పెట్రోల్ డీజిల్ వారాలు మోపుతున్నారని అన్నారు. తాను విశ్వగురు అని డాంబికలు పలికే మోదీ గారు యుద్ధాన్ని ఆపి అమెరికా మీద ఒత్తిడి తెచ్చి హార్మోజ్ జల సంధిని తెరిపించలేరా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, నాయకులు నందిపాటి రమేష్, నాగకృష్ణ, సతీష్, బాలకృష్ణ, రాములు, సలీం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రామ్ చరణ్ ని సన్మానించిన ఎంఈఓ మోహన్ రావు

**విఎం బంజర విద్యార్థినీ విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు**

**కల్లూరు, మే 17 (తెలంగాణ వాణి)**

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎం ఈ ఓ మోహన్ రావు విద్యార్థులను సన్మానించారు. వారు మాట్లాడుతూ కృషి ఉంటే విజయం తప్పకుండా సొంతమవుతుందని మరోసారి నిరూపించిన విఎం బంజర టాపర్ గా నిలిచిన మా విద్యార్థి గొల్లమండల రామ్ చరణ్, కి 10వ తరగతి పరీక్షల్లో 566 మార్కులతో అత్యుత్తమ ఫలితాన్ని సాధించి ఏ 1, ఏ 2 గ్రేడ్‌లతో విజయవంతంగా ఉత్తీర్ణత సాధించడం ఎంతో గర్వకారణం. ఈ అద్భుత విజయానికి ఆయన పట్టుదల, నిరంతర శ్రమ, తల్లిదండ్రుల సహకారం ఉపాధ్యాయుల



మార్గదర్శనం బలమైన పునాది అయ్యాయి. విద్యా వారోత్సవాల సందర్భంగా పెనుబల్లి మండల ఎంఈఓ ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రుల సమక్షంలో రామ్ చరణ్ ని ఘనంగా సత్కరించి శాలువాతో అభినందించారు. ఇలాంటి విజయాలు మరెన్నో సాధిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని . అదేవిధంగా తల్లిదండ్రులకు వినయ విధేయతలుగా జీవించి మరెన్నో విజయాలు సాధించాలని వారు అన్నారు.



# స్వలాభం కోసం ఖాజాబక్షి కాంగ్రెస్ పార్టీపై బురద జల్లడం హాస్యాస్పదం

**కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఖమర్ తీవ్ర అగ్రహం**

**కొత్తగూడెం (తెలంగాణ వాణి)**



కేవలం స్వార్థ రాజకీయాల కోసమే ఖాజాబక్షి రోజుకో పార్టీ మారుతుంటారని కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఖమర్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేగాక ఆయన కాంగ్రెస్ పార్టీపై బురదజల్లడమే పనిగా పెట్టుకోవడం హాస్యస్పదమన్నారు. ఆయన ప్రతిసారి పార్టీకి వెన్నుపోటు పొడవొకటి మీ పనిగా పెట్టుకున్నాడని ఆరోపించారు. గత ఎన్నికల్లో పార్టీ మాట వినకుండా ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఘోరంగా ఓడిపోయారని విమర్శించారు. పార్టీకి వెన్నుపోటు పొడిచినందుకే జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్ ఖాజాబక్షిని పార్టీ నుండి సస్పెండ్ చేశారని స్పష్టం చేశారు. గతంలో ఆయన కాంగ్రెస్‌లో చేరిన వెంటనే టౌన్ మైనార్టీ అధ్యక్ష పదవి ఇచ్చి గౌరవించింది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎప్పుడూ మైనార్టీలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. దానికి నిదర్శనంగా జిల్లా కమిటీలో పదవులు పొందిన పలువురు మైనార్టీ నాయకులు గౌస్ మొయిద్దీన్, జానీ పాషా, ఖదీర్, మున్నా పేర్లను ఆయన గుర్తు చేశారు.?ఖాజాబక్షి పార్టీలో ఉన్నా, పోయినా కాంగ్రెస్ పార్టీకి వచ్చే నష్టమేమీ లేదని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ఆయన ఆత్మపరిశీలన చేసుకోవాలని ఖమర్ హితవు పలికారు.

# ప్రపంచ తెలుగు మహాసభలకు"కవి" తూములకు ఆహ్వానం

**రాజమండ్రిలో జూన్ 6, 7 తేదీలలో మహాసభలు**

**కొత్తగూడెం (తెలంగాణ వాణి)**



చైతన్య సారస్వత పరిషత్ సౌజన్యంతో శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సమాఖ్య ఆధ్వర్యంలో ఏడాది జూన్ 6 7 తేదీలు రెండు రోజులపాటు రాజమండ్రిలో జరగనున్న ప్రపంచ తెలుగు 7వ మహాసభల్లో పాల్గొనేందుకు కొత్తగూడెం చెందిన అభ్యుదయ కవి తూముల శ్రీనివాసకు ఆదివారం ఆహ్వానం అందింది. కళ కళ కోసం కాదని సామాజిక ప్రజల చైతన్యం కోసమని నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా ఉద్యమాలలో భాగస్వామిగా శ్రీనివాస్ కొనసాగుతున్నారు. అయితే తన కలంతో గళంతో ప్రజా చైతన్య బావుట ఎగరవేసిన వంగపండు ప్రసాదరావు రాసిన భూబాగోతం, రాజకీయ బాగోతం, నృత్య నాటిలను వందకు పైగా ప్రదర్శన లిచ్చి కదలిరండి అంటూ ఇచ్చిన పిలుపుకు ఎందరో కవులుగా తయారయ్యారు. మా భూమి దొంగలు ఎత్తుకెళ్లారు, దున్నేవాడిదే భూమి, మేము మనుషులమే, కనువిప్పు, శాంతి కోసం క్రాంతి, ఇలాంటి సామాజిక చైతన్యవంతమైన నాటికలలో నటుడుగా ప్రదర్శనలు ఇస్తూ ప్రజా మన్ననలు పొంది ప్రజానాట్యమండలి కళాకారుడుగా అభ్యుదయ కవిగా వందలాది గీతాలు కవితలు రాశారు. అలాగే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దళిత సాహిత్య అకాడమీ జాతీయ పురస్కారంతోపాటు హరివిల్లు వారి కవి మిత్ర, కవిరత్న, ఉద్యమ కవి, పురస్కారాలతో పాటు నటుడుగా గాయకుడిగా టెలి ఫిలిం ఆర్టిస్టుగా ఆల్ ఇండియా రేడియో గాయకుడిగా జాతీయ అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్న తూముల శ్రీనివాస్ కు ఈ మహాసభలకు ఆహ్వానం అందింది. అయితే అంతర్జాతీయ సాహితీ సాంస్కృతిక సామాజిక సేవ సమాక్య ఆధ్వర్యంలో 7వ ప్రపంచ తెలుగు మహాసభలు ఏడాది జూన్ 6 7 తేదీలలో రాజమహేంద్రవరం గోదావరి గ్లోబల్ యూనివర్సిటీలో అత్యంత వైభవంగా జరిగే కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన అరసం కవి తూముల శ్రీనివాస్పాల్గొననున్నారు.ఈ సాహితీ వేదికలో సామాజిక చైతన్య కవితా గీతాన్ని తూముల ఆలపించనున్నారు. తూముల శ్రీనివాస్ కు ఈ అరుదైన ఆహ్వానందినందుకు పలువురు వర్షం వ్యక్తం చేశారు.

# దివ్యాంగుడికి స్కూటీ అందజేసిన ఎమ్మెల్యే



**తిమ్మాపూర్:మే 17 (తెలంగాణ వాణి)**

తిమ్మా పూర్ మండలం ఎల్.ఎం.డి కాలనీలోని ప్రజా భవన్ లో ఆదివారం గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన దివ్యాం గుడు సతీష్ రెడ్డి ప్రభుత్వం తరపున స్కూటీ ని మాన కొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ అందజే శారు.ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి,పార్టీ నాయకు లు అంజిరెడ్డి,ఎర్రోళ్ల రాజయ్య,ఎల్లారెడ్డి, చింతలపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలను కాలుస్తున్న రైతులు.

- పంట పొలాలను నిస్సారం చేస్తున్న వైనం.?
- రైతులకు అవగాహన కల్పించలేని వ్యవసాయ శాఖ అధికారులు.?





**తల్లాడ, మే 17 (తెలంగాణ వాణి)**

పంట పొలాల్లో వరి, పత్తి, మొక్కజొన్న కొయ్యలను రైతులు తగల పెడుతున్న మండల వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించలేక వరి పంట పొలాల్లో వరి మొక్కజొన్న పత్తి కోయలను తగలబెడుతున్నారు. ఇలా తగలబెట్టడం వల్ల భూమి సారవంతం నిస్సారం తగ్గి భూమిలో పంటలకు మేలు చేసే బ్యాక్టీరియా నశించిపోతుంది. మరి ఇలాంటి విషయాలు రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించడం పోవడం వల్ల మండలంలో పలు గ్రామాల్లో పంట పొలాలకు ఎండిపోయిన తర్వాత నిప్పు అంటించడం జరుగుతుంది. ఇప్పటికైనా అధికారులు మేల్కొని తక్షణమే రైతులకు అవగాహన కల్పించి నిప్పంటించకుండా చూడాలి అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచనీయం

**అశ్విని తానాజి వాకడే, అదనపు కలెక్టర్, జిల్లా విద్యాధికారి**

**కరీంనగర్ :మే 17 (తెలంగాణ వాణి ప్రతినిది)**

జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా ఘనంగా నిర్వహిం చబడుతున్న ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ -- విద్యా విజయోత్సవం కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరి యంలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యా ర్థులకు ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులను అందజేసి అభినందించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ, విద్యార్థుల విజయాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో తల్లి దండ్రుల తర్వాత గురువు స్థానం అత్యంత గొప్పదని, విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు,ఉన్నత లక్ష్యాలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని అన్నారు.



పదవ తరగతి, ఇంటర్మీడి యట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యు త్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ఇదే స్ఫూర్తితో ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో ఆదర్శప్రాయులుగా ఎదగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో దేశ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడ్డాయని, విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన బోధన అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.ఒకప్పుడు ప్రైవేట్ విద్యాసంస్థల వైపు మొగ్గు చూపిన తల్లిదండ్రులు, ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల వైపు ఆసక్తి కనబరుస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు విద్య, క్రీడలు, సాంకేతిక రంగాలతో పాటు వివిధ పోటీ పరీక్షల్లోనూ ప్రతిభ కనబరుస్తూ ముందుకు సాగుతున్నారని చెప్పారు. ప్రభుత్వ విద్యార్థులు సాధిస్తున్న విజయాలు విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పులకు నిదర్శనమని, ఉపాధ్యాయుల అంకిత భావం, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి జిల్లా,రాష్ట్ర స్థాయిలో కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి నంది శ్రీనివాస్ వ్యాఖ్యాతగా వ్యవ హరించగా ఆర్డీఓ మహేశ్వర్, విద్యాశాఖ ఏడి మాధవి, సెక్టోరల్ అధికారులు మిల్కురి శ్రీనివాస్, అశోక్ రెడ్డి దాసి శ్రీనివాస్ ఉమారాణి మహేంద ర్,రవీందర్, డిసిఇబి కార్య దర్శి భగవంతయ్య, ఎంఈఓ లు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది.

# పేదల ముందగిట సంక్షేమ పథకాలు

- కార్యకర్తలే ప్రచారకర్తలు కావాలి
- మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**మానకొండూర్:మే 17 (తెలంగాణ వాణి)**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి గ్రామస్థాయిలో ఇంటింటా ప్రచారం చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై ఉందని మానకొండూరు ఎమ్మెల్యే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం మానకొండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్షుడు ద్యావ శ్రీనివాసరెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావుల అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ హయాంలో ధనికులకు మాత్రమే మేలు జరగగా, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో నిరు పేదలు, మధ్యతరగతి వారు మాత్రమే లబ్ధి పొందుతున్నారని చెప్పారు. వివిధ వర్గాల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ శ్రేణు లపై ఉందని, ఈ విషయంలో కార్యకర్తలే ప్రసారకర్తలుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించకపోవడం వల్ల రాష్ట్ర ఆర్థిక స్థితి అధ్వాన్నంగా మారిందని, అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని ఆయన స్పష్టం చేశారు. ఆరు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమలు చేస్తుందని ఆయన చెప్పారు. త్వరలో కొత్త పెన్షన్లు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదని చెప్పారు. పార్టీ మండల మాజీ అధ్యక్షుడు



నందగిరి రవీంద్ర చారి కృషి వల్లనే మానకొండూరు మండలంలో కాంగ్రెస్ పార్టీని బలమైన శక్తిగా ఎదిగిందని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. పార్టీ అప్పగించిన పనిన కష్టమైనా దాన్ని రవీంద్రచారి ఇష్టంగా చేసే వారన్నారు. కార్యకర్తలు స్ఫూర్తిని నింపుతూ పార్టీని విజయతీరాలకు చేర్చడంలో ఆయన సక్సెస్ అయ్యారని ఎమ్మెల్యే కొనియాడారు. కార్యకర్తల కష్టంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగలిగిందని, అలాంటి ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీ శ్రేణుల పైననే ఉందని డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా రవీంద్ర చారికి భవిష్యత్తులో మంచి అవకాశాలు త్వరలో లభిస్తాయని ఆయన చెప్పారు. రవీంద్ర చారికి ఇచ్చిన మాదిరి గానే నూతన మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డికి కూడా సహకారం, తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే కోరారు. నూతన అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనకు అప్పగించిన పదవిని బాధ్యతతో నిర్వహిస్తానని చెప్పారు. పార్టీ కుటుంబం లాంటిదని ప్రతి కుటుంబం లోనూ ఏవో చిన్నపాటి సమస్యలు ఉండడం పరిపాటేనని ఆయన పేర్కొన్నారు. పార్టీలో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని శ్రీనివాసరెడ్డి చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మానకొండూరు మండలంలో 11వేల మెజార్టీ రావడం నందగిరి రవీంద్ర చారి కృషివల్లే సాధ్యపడిందని ఆయన పేర్కొన్నారు. నందగిరి మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీ నాయ కులు కార్యకర్తలు సమితిగా కృషి చేయడం వల్లనే మండలంలో 16 మంది సర్పంచుల ను గెలిపించుకో గలిగామని చెప్పారు. కాబోయే ఎంపీపీ జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయఢంకా మోగించాలని కోరారు. సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ఫోరం పక్షాన కృషి చేస్తానని చెప్పారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రోంటాల లక్ష్మారెడ్డి, బండి మల్లేశం, రామిడి తిరుపతి, సాయిరి దేవయ్య, మీస సత్యనారాయణ, గొల్లెన కొమురయ్య, తమిశెట్టి రాజేష్, బోలబత్తుల ఆంజనేయులు, కానిగంటి రమేష్, రత్నాకర్, వంగల మధు, బుర్ర శ్రీధర్, పాకాల వందన, హరీష్, బొల్ల మురళీధర్, అక్షయ శ్రీనివాస్, ముక్కెర సతీష్ కుమార్, కనకం కుమార్, కనకం అశోక్, బందెల మహేందర్, సహదేవ్, చెల్లికంటి సంపత్, చలిగంటి ఓదెలు, నల్లగొండ రాములు, ఎర్రల కవిత, ఇర్ఫాన్, మడుపు ప్రేమ్ కుమార్, కొండ సురేష్, కనకం రాకేష్ తదితరులు హాజరయ్యారు. సమావేశానికి ముందు మానకొండూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బందెల రాజశేఖర్

**పెద్దపల్లి:మే 17 (తెలంగాణ వాణి)**

జర్నలిస్టుల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షు లు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, కానుగంటి రాజు లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా సీనియర్ జర్నలిస్ట్ తెలుగు ప్రభ దినపత్రిక పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బందెల రాజశేఖర్ ఏకగ్రీవంగా ప్రకటించారు. ఆదివారం హన్మకొండ పట్టణంలోని ఆదర్శ లాకాలేజీలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రథమ సదస్సు రాష్ట్ర అధ్యక్షులు తక్కె ళ్ళపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు హనుమకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా జర్నలి స్టుల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సదస్సు సందర్భంగా రాష్ట్ర కమిటీని ప్రకటించారు. అందులో భాగంగా పెద్దపల్లి జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టు ప్రస్తుతం తెలుగు ప్రభ దినపత్రిక పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్న బందెల రాజశేఖర్ ను రాష్ట్ర




వర్కింగ్ ప్రెసిడెంట్ గా జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానుగంటి రాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా ప్రకటించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంక్షేమం కోసం పోరాటం జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా తనపై నమ్మకంతో జాతీయ అధ్యక్షులు మానసాన్ని కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ కానుగంటి రాజు ప్రకటించడంపై వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల కోసం వారి సంక్షేమం కోసం పోరాటం చేస్తానని తెలిపారు. జర్నలిస్టులను ఐక్యం చేస్తానని జర్నలిస్టుల సంక్షేమ సంఘం బలోపేతం చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని బందెల రాజశేఖర్ తెలిపారు. త్వరలోనే పెద్దపెల్లి జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారీ సభ ఏర్పాటు చేయనున్నట్లుగా ప్రకటించారు.

# చీకటిలో ఉన్న వారిని వెలుగులోకి తెద్దాం

**పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక జిల్లా**

**వనపర్తి మే 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ డే అదివారం సాయంత్రం 6 గంటల కు జరిగింది. ఈ సందర్భంగా సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ పాల్గొన్ని మాట్లాడారు. చీకటిలో ఉన్న వారిని వెలుగులోకి తెద్దాం. ఎయిడ్స్ వారిని ధైర్యాన్ని కోల్పోనీయవద్దు. వారికి తోడుగా సమాజం నీలబదుద్దాం అన్నారు.ఎయిడ్స్ అనేది ఇప్పుడు నియంత్రించగలిగే ఒక ఆరోగ్య పరిస్థితి . బీపీ, చక్కెర వ్యాధి లాగా ఎయిడ్స్ కుడా ఒక ధీర్ఘకాల వ్యాధి సరైన మందులు,ఏఅర్టి చికిత్సతో మీరు కూడా సాధారణ జీవితం గడపవచ్చు. క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించండీ.వ్యాధి వచ్చిందని మిమ్మల్ని మీరు తక్కువ చేసుకోవద్దు. మీరు కుటుంబానికి, సమాజానికి ఎంతో విలువైనవారు. మీ ప్రేమ, మీ నైపుణ్యం, మీ కలలు అన్నీ ముఖ్యమైనవే.మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మీ బాధ్యత. పోషకాహారం తీసుకోండి, మందులు వేళకు వేసుకోండి, పరిశుభ్రంగా ఉండండి. మీ నుండి ఇతరులకు వ్యాపించకుండా డాక్టర్ సూచించిన జాగ్రత్తలు తప్పక పాటించండి




బాధను గుండెల్లో దాచుకోవద్దు. నమ్మకమైన వ్యక్తులతో, కౌన్సెలర్లతో మాట్లాడండి. మాట పంచుకుంటే భారం తగ్గుతుంది. మీకు నచ్చిన పని చేయండి, చిన్న చిన్న ఆనందాలను ఆస్వాదించండి. వైద్య శాస్త్రం రోజురోజుకూ అభివృద్ధి చెందుతోంది. ఆశను వదలకండి.

ప్రతి ఒకరు కూడా ఎయిడ్స్ రోగులను బాధతో చీకటిలో ఉన్న వారిని వెలుగులోకి తీసుకు రావటం ప్రపంచ క్యాండిల్ లైట్ డే లక్ష్యం. కావున్న ఎయిడ్స్ రోగులను గౌరవిద్దాం.ఈ వ్యాధి తాకడం వల్ల, కలిసి తినడం వల్ల, దగ్గడం వల్ల రాదు. అపోహలు వీడండి. వ్యాధిగ్రస్తుల పట్ల ప్రేమతో, దయతో మెలగడం మనందరి బాధ్యత.అన్నారు.ఈ ప్రోగ్రామ్ లోప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు 43వ ప్రవతుల ర్యాలీ ప్రదర్శన ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. డాక్టర్ వంశీకృష్ణ సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్,సిఎస్ఓ రవి రవీందర్ రెడ్డి,డాక్టర్ బండారు శ్రీనివాస్, హోప్ ఎన్ జీవో శేఖర్, శివకుమార్,గుర్నాథ్ గౌడ్, శ్రీమతి శివాని, భాగ్య. పద్మ మరియు ట్రాన్స్ జెండర్స్ తేజస్విని, సంయుక్త, భాస్కర్ వైద్య ఉద్యోగులు పాల్గొన్నారు

## బిజినెస్

### అంతర్జాతీయ మార్కెట్ల ఎఫెక్ట్.. దిగివస్తున్న బంగారం, వెండి ధరలు.. ఒక్కరోజే రూ15 వేలు తగ్గిన వెండి..!




అంతర్జాతీయ మార్కెట్లలోని పరిణామాల ప్రభావంతో దేశీయంగా బంగారం, వెండి ధరలు దిగివస్తున్నాయి. దేశీయ బులియన్ మార్కెట్‌లో ఇవాళ కూడా బంగారం, వెండి ధరలు నేలచూపులు చూశాయి. అంతర్జాతీయ అనిశ్చితులు, యూఎస్ డెట్ సెక్యూరిటీలపై రాబడులు పెరగడం, అమెరికా డాలర్ బలోపేతం కావడం లాంటి అంశాలు దేశంలో పసిడి, వెండి ధరలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా ఈ విలువైన లోహాల ధరలు మరోసారి భారీగా తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ అందించిన సమాచారం ప్రకారం.. ఇవాళ ఉదయం 10 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్‌లో ధరలు గణనీయంగా తగ్గాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర శుక్రవారంతో పోలిస్తే రూ.980 తగ్గి రూ.1,56,930కి పడిపోయింది. అదేవిధంగా 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర కూడా 10 గ్రాములకు రూ.900 తగ్గి రూ.1,43,850 వద్ద స్థిరపడింది. బంగారం బాటలోనే వెండి ధర కూడా నడిచింది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి ధరపై ఏకంగా రూ.15,000 మేర పతనం నమోదైంది. ఈ భారీ తగ్గుదలతో ఇవాళ కిలో వెండి ధర రూ.2.9 లక్షలకు దిగివచ్చింది. గ్లోబల్ మార్కెట్‌లోని మార్పులే దేశీయంగా ధరల తగ్గుదలకు కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

### ఆ రాష్ట్రంలో క్యాబ్, బైక్ ట్యాక్సీలపై నిషేధం!




నగరాల్లో ఎక్కడికి వెళ్లాలన్నా.. ఓలా, ఉబర్, ర్యాపిడో వంటివి బుక్ చేసుకుని వెళ్లిపోతుంటారు. అయితే మహారాష్ట్ర స్టేట్ గవర్నమెంట్ క్యాబ్, రైడ్ సేవలను నిలిపివేయాలని.. యాపిల్, గూగుల్ తమ యాప్ స్టోర్స్ నుంచి సంబంధిత యాప్స్ తొలగించాలని నోటీసులు జారీ చేసింది. రాష్ట్రంలో అక్రమంగా బైక్, ట్యాక్సీ సేవలను నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వచ్చిన తరువాత ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. మహారాష్ట్రలో బైక్ ట్యాక్సీలు చట్టవిరుద్ధంగా నడుస్తున్నాయి, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని వాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ సైబర్ విభాగానికి రాసిన లేఖలో వెల్లడించారు. ఆ కంపెనీల యజమానులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాపిడోకు అగ్రిగేటర్ లైసెన్స్ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిరాకరించడంతో, 2022 చివరిలో బైక్ ట్యాక్సీలతో కొనసాగుతున్న వివాదం ప్రారంభమైంది. రాపిడో సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ, జనవరి 2023 నాటికి అన్ని బైక్ ట్యాక్సీ సేవలు నిలిపివేశారు. చివరికి బైక్ ట్యాక్సీల కోసం ఒక అగ్రిగేటర్ విధానాన్ని రూపొందించమని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రపంచ ఏఐ దిగ్గజంగా టీసీఎస్

భారతీయ ఐటీ రంగంలో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతూ ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన, అతిపెద్ద ఏఐ ఆధారిత టెక్నాలజీ సర్వీసెస్ కంపెనీగా అవతరించడమే తమ అంతిమ లక్ష్యమని దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ప్రకటించింది. కంపెనీ వార్షిక నివేదిక (2025–26)లో భాగంగా వాటాదారులకు రాసిన లేఖలో టీసీఎస్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ కె.కృతివాసన్ ఈ కీలక విషయాలను వెల్లడించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అంతర్జాతీయ కార్పొరేట్ రంగంలో ఏఐ సాంకేతికతకు ఒక కీలక మలుపు అన్నారు. క్లయింట్లు కేవలం ప్రయోగాత్మక పైలట్ ప్రాజెక్టులకే పరిమితం కాకుండా తమ వ్యాపార సామ్రాజ్యాల్లో పెద్ద ఎత్తున ఏఐని విస్తరిస్తున్నారని స్పష్టం చేశారు. టీసీఎస్ గ్లోబల్ మార్కెట్‌లో తన పట్టును ఎంత బలంగా నిలుపుకుందో ఈ గణాంకాలు నిరూపిస్తున్నాయి. ఏడాదికి 50 మిలియన్ డాలర్లకు పైగా ఆదాయాన్ని అందించే కంపెనీ అగ్రశ్రేణి 139 క్లయింట్లలో.. ఏకంగా 130 మంది తమ ఏఐ సేవల భాగస్వామిగా టీసీఎస్‌ను ఎంచుకున్నారని కృతివాసన్ ప్రకటించారు. 'ఏఐ సృష్టిస్తున్న అపారమైన అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ–నేతృత్వంలోని టెక్నాలజీ సర్వీసెస్ కంపెనీగా మారాలనే సాహసోపేతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. మౌలిక సదుపాయాలు నుంచి ఇంటెలిజెన్స్ వరకు ఫుల్ స్టాక్ ఏఐ సేవలను అందించడమే మా వ్యూహం' అని కృతివాసన్ చెప్పారు.

**మూడు రెట్లు పెరిగిన ఏఐ శ్రామిక శక్తి**

ఈ భారీ సాంకేతిక మార్పును తట్టుకునేందుకు వీలుగా టీసీఎస్ తన శ్రామిక శక్తిని దూకుడుగా సన్నద్ధం చేస్తోంది.




ప్రస్తుతం కంపెనీలో 2,70,000 మందికి పైగా ఉద్యోగులు అధునాతన ఏఐ నైపుణ్యాలను కలిగి ఉన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంఖ్య ఏకంగా మూడు రెట్లు పెరగడం గమనార్హం.

**డిజిటల్ ప్రాజెక్టులు..**

గ్లోబల్ మార్కెటతోపాటు భారతదేశ డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో టీసీఎస్ అత్యంత కీలక పాత్ర పోషించిందని సీఈఓ హైలైట్ చేశారు. గవర్నమెంట్ ఇ–మార్కెట్ ప్లేస్: రూ. 5 లక్షల కోట్లకు పైగా ప్రభుత్వ కొనుగోళ్లతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ ఇ–కామర్స్ మార్కెట్‌ప్లేస్‌గా దీనిని విస్తరించింది. ఎస్‌బీఐ యోనో 2.0: 10 భాషల్లో ఏకంగా 20 కోట్ల మంది వినియోగదారులకు అత్యంత వేగవంతమైన సేవలు అందించేలా దీనిని అప్‌గ్రేడ్ చేసింది. ఈ–పాస్‌పోర్ట్: కోటికి పైగా ఈ–పాస్‌పోర్ట్‌ల జారీతో పౌర సేవలను ఆధునీకరించింది. ఆర్‌బీఐ డేటా మేనేజ్‌మెంట్: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక విశ్లేషణల కోసం 250 టీబీ డేటాను నిర్వహించగల అత్యాధునిక డేటా మేనేజ్మెంట్ సిస్టమ్‌ను నిర్మించింది.

# 600 మీటర్ల దూరం.. అందుకే జాబ్ రిజెక్ట్!

ఈ మధ్యకాలంలో ఉద్యోగ నియామక ప్రక్రియలో విచిత్రమైన సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఇందులో భాగంగానే ఒక ఉద్యోగ అభ్యర్థికి వచ్చిన రిజెక్షన్ మెయిల్ అందరి దృష్టిని ఆకర్షించింది. సాధారణంగా కంపెనీలు అభ్యర్థిని తిరస్కరించేటప్పుడు.. క్వాలిఫికేషన్, స్కిల్స్ వంటివి చూస్తాయి. తమకు అవసరమైన స్కిల్ ఉన్నవారిని ఎంపిక చేసుకుంటాయి. లేకుంటే రిజెక్ట్ చేస్తాయి. కానీ.. అభ్యర్థి పనిచేసిన పాత ఆఫీస్ 600 మీటర్ల దూరంలో ఉండటం వల్ల రిజెక్ట్ చేస్తున్నట్లు కంపెనీ మెయిల్ ద్వారా వెల్లడించింది. కంపెనీకి సంబంధించిన భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ కారణం చదివిన తరువాత చాలా మంది ఆశ్చర్యపోయారు. సాధారణంగా కంపెనీలలో గోప్యత అనేది ఉద్యోగి బాధ్యత. కాబట్టి దీనికి కొన్ని సెక్యూరిటీ పాలసీలు ఉంటాయి. కానీ.. కేవలం భౌగోళిక దూరం ఆధారంగా ఉద్యోగిని తిరస్కరించడం అనేది చాలా మందికి అర్థం కాని విషయం అయ్యింది. సోషల్ మీడియాలో ఈ పోస్ట్ వైరల్ అయిన తరువాత, చాలామంది వినియోగదారులు దీనిపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కొందరు ఇది



పాతకాలపు ఆలోచన అని విమర్శించారు. నేటి డిజిటల్ ప్రపంచంలో సమాచారం ఎప్పుడైనా, ఎక్కడైనా చేరవచ్చు. కాబట్టి, కేవలం ఆఫీసుల మధ్య దూరం ఆధారంగా గోప్యత భంగం కలుగుతుందని భావించడం సరైనది కాదని అన్నారు.

## స్పోర్ట్స్

# కెప్టెన్‌గా ఫాతిమా సనా.. ఐదుగురికి తొలిసారి ప్రపంచకప్ ఛాన్స్!

పదో సీజన్ మహిళల పొట్టి వరల్డ్‌కప్ కోసం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. ముక్కోణపు సిరీస్‌ను, ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకొని ఫాతిమా సనా కెప్టెన్‌గా 15 మందితో కూడిన బృందాన్ని సెలెక్టర్లు ఎంపిక చేశారు. సీనియర్లతో పాటు ప్రతిభావంతులైన జూనియర్లకు ప్రాధాన్యమిచ్చారు. అంతేకాదు రిజర్వ్ ప్లేయర్లుగా ఏకంగా ఆరుగురిని పాక్ బోర్డు తీసుకుంది. వన్డే ప్రపంచకప్‌లో పాక్‌ను నడిపించిన ఫాతిమా సనా పొట్టి కప్‌లోనూ కెప్టెన్‌గా ఎంపికైంది. సీనియర్లు మునీబా అలీ, అలియా రియాజ్, సదియా ఇక్బాల్, డయానా బైగ్, తస్మియా రుబబ్, తుబ హసన్‌లకు స్క్వాడ్‌లో చోటు దక్కింది. అండర్ –19 క్రికెట్‌లో అదరగొట్టిన ఇమన్ ఫాతిమా, నటాలియా పర్వేజ్, రమీన్ షమీమ్, సైరా జుబీన్‌లు మొదటిసారి ప్రపంచకప్ ఆడబోతున్నారు. ఈ పదిహేను మంది పోను.. ఆరుగురు రిజర్వ్ ప్లేయర్లుగా ఎంపికయ్యారు.

**పాకిస్థాన్ స్క్వాడ్ :** ఫాతిమా సనా(కెప్టెన్), అలియా రియాజ్, అయేషా జఫర్, డయానా బైగ్, ఎమన్ ఫాతిమా, గుల్ ఫెరోజా, ఇరామ్ జవేద్, మునీబా అలీ(వికెట్ కీపర్), నష్రా సంధు, నటాలియా పర్వేజ్, రమీన్ షమీమ్, సడియా ఇక్బాల్, సైరా జబీన్, తస్మియా రుబబ, తుబ హసన్.

రిజర్వ్ ప్లేయర్లు -- అంబర్ కైనత్, మొమినా రియాసత్, సడాఫ్ షమాస్, సిద్రా అమిన్, సైయదా అరూబ్, ఉమే హనీ.

జూన్ 12 నుంచి ఇంగ్లండ్ వేదికగా టీ20 వరల్డ్‌కప్




మొదలవ్వనుంది. అంతకంటే ముందు ఐర్లాండ్, పాకిస్థాన్, వెస్టిండీస్ ముక్కోణపు సిరీస్‌లో తలపడనున్నాయి. ఈ మూడు జట్ల మధ్య డబ్లిన్‌లో మే 28 నుంచి జూన్ 4 వ తేదీ ఈ సిరీస్ జరుగనుంది. ప్రపంచకప్ లీగ్ దశ తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్ జూన్ 14న భారత జట్టును ఢీకొట్టనుంది. జూన్ 17న దక్షిణాఫ్రికాతో, జూన్ 20 వ తేదీన బంగ్లాదేశ్‌తో, జూన్ 23న ఆస్ట్రేలియా, జూన్ 27వ తేదీన నెదర్లాండ్స్‌తో పాక్ తలపడనుంది.

### కొంప ముంచిన ఆకాశ్ సింగ్!.. ఐపీఎల్‌లో వాటిపై నిషేధం?

చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ పేసర్ ఆకాశ్ మహరాజ్ సింగ్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. నాలుగు ఓవర్ల కోటా పూర్తి చేసిన ఈ లెఫ్టార్మ్ ఫాస్ట్ బౌలర్.. 26 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు కూల్చాడు. తన అద్భుత స్పెల్‌తో చెన్నై టాపార్డర్‌ను ఆకాశ్ సింగ్ కుదేలు చేశాడు. ఓపెనర్లు సంజూ శాంసన్ (20), రుతురాజ్ గైక్వాడ్ (13).. వన్‌డౌన్ బ్యాటర్ ఉర్విల్ పటేల్ (6)ను పెవిలియన్‌కు పంపి చెన్నైని నామమాత్రపు స్కోరు (187)కు పరిమితం చేయడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే, కీలక వికెట్లు తీసిన సంతోషంలో ఆకాశ్ సింగ్ సెలబ్రేషన్స్ చేసుకున్న తీరు క్రీడా వర్గాల్లో చర్చకు దారితీసింది. "అక్కీ ఆన్ ఫైర్.. టీ20 మ్యాచ్‌లో వికెట్లు ఎలా తీయాలో ఆకాశ్‌కు తెలుసు" అని రాసి ఉన్న నోట్ చూపించాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆకాశ్ సింగ్ చర్యపై విమర్శల వర్షం కురుస్తోంది. 'పేపర్ ట్రెండ్' మానుకుంటే మంచిదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా 2025లో



సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్ అభిషేక్ శర్మ.. "ఇది ఆరెంజ్ ఆర్మీ కోసం" అంటూ తన విధ్వంసకర ఇన్నింగ్స్‌ను అభిమానులకు అంకితమిస్తూ నోట్ చూపించాడు. అప్పటి నుంచి ఈ ట్రెండ్ మొదలైంది. ఇక ఇటీవల ముంబై ఇండియన్స్ బౌలర్ రఘు శర్మ సైతం ఇదే తరహాలో నోట్ చూపిస్తూ సెలబ్రేట్ చేసుకున్నాడు. గత మ్యాచ్‌లో చెన్నై స్టార్ ఉర్విల్ పటేల్ సైతం.. "ఈ ఇన్నింగ్స్ నీకోసమే నాన్నా" అని రాసి ఉన్న పేపర్ చూపించాడు. తాజాగా ఆకాశ్ ఇదే పనిచేశాడు. ఈ నేపథ్యంలో సౌతాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ ఘాటుగా స్పందించాడు. "ఈ పేపర్లను పక్కనపెట్టాల్సిన సమయం వచ్చింది. ఇకపై ఇదేమీ ట్రెండ్ కాబోదు. నిజం చెప్పాలంటే గతంలోనూ దీనిని ట్రెండ్‌గానూ ఎవరూ గుర్తించలేదు" అని ఎక్స్ వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నాడు. ఇక భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ఈఎస్‌పీఎన్‌క్రిక్‌ఇన్ఫోతో మాట్లాడుతూ.. "అతడి అభివ్యక్తి అది. అయితే, చాలా మందికి ఇది నచ్చలేదు. ఇదొక రకంగా సరదాగా.. అదే సమయంలో చెత్తగా ఉంది.

### త్వరలో భారత్-పాక్ టెస్ట్ సిరీస్..?




క్రికెట్ అభిమానులకు శుభవార్త. భారత్–పాక్ మధ్య టెస్ట్ మ్యాచ్‌లు మళ్లీ మొదలుకానున్నాయని ప్రచారం జరుగుతుంది. ఈ దిశగా ఐసీసీ అడుగులు వేస్తున్నట్లు తెలుస్తుంది. త్వరలో ఐసీసీ నిర్వహించబోయే కీలక సమావేశాల్లో ఈ అంశంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ భవిష్యత్ నిర్మాణంపై చర్చించేందుకు ఐసీసీ ఈ నెలాఖర్లో (మే 30, 31) అహ్మదాబాద్‌లో బోర్డు సమావేశాలు నిర్వహించనుంది. ఈ సమావేశాల్లో టెస్టు క్రికెట్ విస్తరణతో పాటు భారత్, పాక్ మధ్య ద్వైపాక్షిక టెస్టు సిరీస్ పునరుద్ధరణ అంశం ప్రధాన చర్చగా మారే అవకాశముంది. ఈ సమావేశాలకు బీసీసీఐ, పీసీబీ అధ్యక్షులు హాజరవుతారు. పీసీబీ చీఫ్ నక్వీ ఈ మీటింగ్‌కు వర్చువల్‌గా అటెండ్ అవుతాడని తెలుస్తుంది. కాగా, భారత్, పాక్ మధ్య మళ్లీ టెస్టు సిరీస్ జరగొచ్చన్న చర్చ ఇరు దేశాల క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి రేపుతోంది. ఇటీవల బంగ్లాదేశ్ పర్యటనలో నక్వీ మాట్లాడుతూ.. తదుపరి ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్‌లో అన్ని దేశాలతో టెస్టులు ఆడేందుకు సిద్ధంగా ఉన్నామని వ్యాఖ్యానించారు. దీంతో భారత్‌తో టెస్టు సిరీస్‌పై ఊహాగానాలు మరింత పెరిగాయి. భారత్, పాక్ చివరిసారిగా 2007–08లో టెస్టు సిరీస్ ఆడాయి. ఆ తర్వాత రెండు దేశాల మధ్య రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ద్వైపాక్షిక టెస్టు క్రికెట్ పూర్తిగా నిలిచిపోయింది. ప్రస్తుతం ఐసీసీ సమావేశాల్లో దీనిపై ప్రత్యక్ష నిర్ణయం వచ్చే అవకాశం లేకపోయినా, భవిష్యత్ చర్చలకు ఇది బాటలు వేయొచ్చని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి.

**12 జట్లు**

టెస్టు క్రికెట్ భవిష్యత్‌పై అధ్యయనం చేసేందుకు ఐసీసీ గతేడాదే మాజీ న్యూజిలాండ్ క్రికెటర్ రోజర్ ట్వోస్ ఆధ్వర్యంలో ప్రత్యేక వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిటీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ను ప్రస్తుతం ఉన్న 9 జట్ల నుంచి 12 జట్లకు విస్తరించాలని సూచించినట్లు సమాచారం. ఈ ప్రతిపాదనకు ఆమోదం లభిస్తే ఆఫ్ఘనిస్తాన్, జింబాబ్వే, ఐర్లాండ్ వంటి జట్లకు కూడా డబ్ల్యూటీసీలో చోటు దక్కే అవకాశం ఉంటుంది.

**ఒకే టెస్ట్‌తో సిరీస్**

ఈ సమావేశాల్లో ఒకే టెస్టుతో సిరీస్ నిర్వహించే ప్రతిపాదన కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రతి డబ్ల్యూటీసీ సిరీస్‌లో కనీసం రెండు టెస్టులు తప్పనిసరి. అయితే చిన్న క్రికెట్ బోర్డుల ఆర్థిక భారం తగ్గించేందుకు, మరిన్ని జట్లకు టెస్టు అవకాశాలు కల్పించేందుకు ఒకే టెస్టు సిరీస్ మోడల్‌పై ఐసీసీ ఆలోచిస్తున్నట్లు సమాచారం.

# వ్యూస్ కోసం దిగజారొద్దు.. జర్నలిస్టులకు మాళవిక మోహనన్ స్ట్రాంగ్ కౌంటర్



ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో తమిళనాడు మీడియా ప్రతినిధులు అడిగిన కొన్ని ప్రశ్నలపై ప్రముఖ నటి మాళవిక మోహనన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. నిన్న తాను ఒక కార్యక్రమానికి హాజరయ్యానని, తమిళనాడు మీడియా మరియు జర్నలిస్టుల పట్ల తనకు ఎంతో గౌరవం ఉన్నప్పటికీ, అక్కడ జరిగిన సంఘటన తనను బాధించిందని ఆమె పేర్కొన్నారు. నిన్నటి ఈవెంట్‌లో ఒకరిద్దరు రిపోర్టర్లు పదే పదే చాలా అసభ్యకరమైన, అనవసరమైన ప్రశ్నలు అడిగారని, కేవలం వ్యూస్, పాపులారిటీ కోసమే వారు అలా ప్రవర్తించారని ఆమె మండిపడ్డారు. దళపతి విజయ్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయనతో తనకు గత ఏడేళ్లుగా మంచి పరిచయం ఉందని మరియు ఆయనపై తనకు ఎంతో గౌరవం ఉందని తెలిపారు. విజయ్‌ని తన మంచి స్నేహితుడిగా భావించడానికి తాను ఎప్పుడూ గర్వపడతానని, ఒక నటుడిగా మరియు వ్యక్తిగా ఆయన సాధించిన ఎదుగుదలను, అద్భుతమైన ప్రయాణాన్ని పక్కనుండి చూడటం ఒక గొప్ప అనుభూతి అని ఆమె వివరించారు. భవిష్యత్తులో జరిగే ప్రెస్ మీట్‌లలో లేదా మీడియా సమావేశాలలో సెలబ్రిటీలను గౌరవిస్తూ, మర్యాదపూర్వకంగా ప్రశ్నలు అడగాలని, అది అందరికీ మంచిదని ఆమె కోరారు.

# అనుపమ పరమేశ్వరన్ 'మరీచిక' ట్రైలర్ విడుదల




టాలీవుడ్ యంగ్ హీరో విరాజ్ అశ్విన్, స్టార్ హీరోయిన్లు రెజీనా కాసాండ్రా, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'మరీచిక' సతీష్ కాసెట్టి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా చిలకా ప్రొడక్షన్ బ్యానర్‌పై రాజీవ్ చిలకా, మేఘన చిలకా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సస్పెన్స్, లవ్ అండ్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా అధికారిక ట్రైలర్‌ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే.. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'మ్యూజికల్ మాస్ట్రో' ఇళయరాజా సంగీతం అందించడం విశేషం. ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అద్భుతమైన కథాంశంతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా మే 29న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

# కెనీషాతో బ్రేకప్.. మీడియా ముందు జయం రవి కన్నీటి పర్యంతం!



తమిళ స్టార్ హీరో జయం రవి (రవి మోహన్) మీడియా ముందు కన్నీళ్లుపెట్టుకున్నాడు. అతడి ప్రియురాలు పాప్ సింగర్ కెనీషా ఫ్రాన్సిస్ రవితో ఉన్న రిలేషన్‌షిప్‌కి బ్రేకప్ చెబుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. జయం రవి తన భార్య ఆర్తితో విడాకులు ప్రకటించిన రోజు నుంచి, ఈ విడాకులకు కెనీషానే కారణమంటూ సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్, ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలోనే కెనీషాకు సోషల్ మీడియాలో తీవ్రమైన వేధింపులు, చంపేస్తామనే హత్యా బెదిరింపులు కూడా వచ్చాయి. ఈ వివాదాలపై తాజాగా కెనీషా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక సుదీర్ఘమైన ఎమోషనల్ పోస్ట్ పెడుతూ, తాను ఈ వ్యవహారం నుంచి పూర్తిగా తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ వివాదాలు, ట్రోలింగ్స్ వల్ల తీవ్ర మనస్తాపానికి గురయ్యానని, అందుకే చెన్నై నగరాన్ని సైతం వదిలి వెళ్లిపోతున్నట్లు ఆమె తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో మీడియా ముందుకు వచ్చిన నటుడు జయం రవి తీవ్ర ఆవేదనకు లోనై, కన్నీటి పర్యంతమయ్యారు. జయం రవి మీడియా ముందు మాట్లాడుతూ.. ఒక ప్రముఖ నటి తన జీవితాన్ని నాశనం చేసిందని ఆరోపించిన ఆయన, గత 14 ఏళ్ల వైవాహిక జీవితంలో తాను ఒక బానిసలా బతికానని ఆవేదన చెందారు. తాను కష్టపడి సంపాదించిన కోట్లాది రూపాయల ఆస్తులన్నీ భార్య వైపు వాళ్లే ఉంచుకున్నారని, కనీసం తన పేరు మీద ఒక్క బ్యాంక్ అకౌంట్ కూడా లేకుండా చేశారని, ప్రస్తుతం తాను అద్దె ఇంట్లో ఉంటున్నానని తెలిపారు. ఇల్లు వదిలి వచ్చేటప్పుడు తన చేతిలో ఏమీ లేదని, తన డబ్బును తన ఇష్టప్రకారం ఖర్చు పెట్టుకునే స్వేచ్ఛ కూడా ఇవ్వలేదని చెప్పారు. సినిమాల్లో మహిళల హక్కుల గురించి మాట్లాడే తాను, మహిళలను ఎప్పుడూ తప్పుగా మాట్లాడనని, 45 ఏళ్ల వయసులో తాను అమ్మాయిల వెంట పడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. తనను అర్థం చేసుకుని తోడుగా నిలిచిన కెనీషాను కూడా టార్గెట్ చేసి పంపించేశారని మండిపడ్డారు. తన పిల్లల కోసమే తాను ఇన్నాళ్లు బతికానని, కానీ ఇప్పుడు కనీసం తన పిల్లలను కూడా చూడనివ్వడం లేదని, వాళ్లను స్కూలుకు కూడా సెక్యూరిటీ గార్డుల కాపలాతో పంపుతున్నారని రవి మోహన్ తీవ్ర ఆక్రోశం వెళ్లగక్కారు. నా పిల్లల భవిష్యత్తు కోసమే ఇన్నాళ్లు నోరు మూసుకుని ఉన్నానని.. నా వ్యక్తిగత జీవితాన్ని సరిదిద్దుకున్నాకే మళ్లీ సినిమాల్లోకి వస్తానని, అంతవరకు తాను నటించనని రవి స్పష్టం చేశారు. చివరగా రవి మోహన్ మాట్లాడుతూ 'మూడక్షరాల ఇడ్లీ నటి' ఒకరు తన జీవితాన్ని నాశనం చేశారని, ఆమె ఎన్ని కుటుంబాలను కూల్చిందో తాను చెప్పాలా అని నిలదీశారు. తాను అనుకుంటే ఒకే రోజులో విడాకులు తీసుకునేవాడినని, కానీ తన పిల్లల కోసమే ఇన్నాళ్లు మౌనంగా ఉన్నానని, ఇకపై నన్ను రెచ్చగొట్టవద్దంటూ మండిపడ్డారు. రవి మోహన్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ పరిశ్రమలో తీవ్ర దుమారం రేపుతుండగా, ఆ 'మూడక్షరాల నటి' ఎవరనే దానిపై సర్వత్రా చర్చ నడుస్తోంది.

# స్టార్ హీరో సినిమాలో ఎన్టీఆర్ గెస్ట్ రోల్.. ఊహించని పాత్రలో తారక్..!!



ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ డ్రాగన్ (ప్రచారంలో ఉన్న పేరు) చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో కన్నడ భామ రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తుంది. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. సాధారణంగా టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఎప్పుడూ రకరకాల గాసిప్స్, క్రేజీ కాంబినేషన్ల గురించిన వార్తలు చక్కర్లు కొడుతూనే ఉంటాయి. తాజాగా ఫిల్మ్‌నగర్ వర్గాల్లో విపరీతమైన హల్‌చల్ సృష్టిస్తున్న ఒక వార్త నందమూరి, మాస్ మహారాజా అభిమానులను ఎంతగానో ఆకర్షిస్తోంది. మాస్ మహారాజా రవితేజ హీరోగా, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఇరుముడి' (=77). ఇదివరకే ఈ మూవీపై అధికారిక ప్రకటన వచ్చింది. ఈ సినిమాకు సంబంధించిన ఒక సంచలన గాసిప్ ఇప్పుడు టాలీవుడ్ 'గాసిప్ గ్యారేజ్'లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో అత్యంత కీలకమైన, దైవిక ప్రాధాన్యత కలిగిన అయ్యప్ప స్వామి పాత్రలో గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ (చీ=) గెస్ట్ రోల్‌లో కనిపించబోతున్నారనే ప్రచారం గట్టిగా సాగుతోంది. అయితే దీనిపై ఇప్పటివరకు క్లారిటీ రాలేదు. కానీ ఫిల్మ్ వర్గాల్లో ఈ న్యూస్ మాత్రం హల్చల్ చేస్తుంది. ఇటీవలే విడుదలైన 'ఇరుముడి' ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచేసింది. రవితేజ ఇందులో నల్లటి దుస్తులు ధరించి, మెడలో మాల వేసుకుని భక్తిభావంతో ఉన్న ఒక పవర్‌ఫుల్ అయ్యప్ప స్వామి భక్తుడిగా (స్వామి మాలధారిగా) కనిపిస్తున్నారు. ఒకవైపు భక్తి, మరోవైపు తండ్రి-కూతుళ్ల మధ్య సాగే ఎమోషనల్ డ్రామాగా ఈ సినిమాను శివ నిర్వాణ మలుస్తున్నారు. కథ ప్రకారం చిత్రంలో ఒక ప్రత్యేక సన్నివేశంలో గానీ, లేదా క్లైమాక్స్ వైపు వెళ్లే క్రమంలో గానీ అయ్యప్ప స్వామి వారి దివ్య రూపం లేదా దైవికమైన ఎపిసోడ్ ఒకటి ఉంటుందని తెలుస్తోంది. ఈ పాత్ర కేవలం కొన్ని నిమిషాల పాటే ఉన్నప్పటికీ, సినిమా మొత్తాన్ని ఒక ఊపు ఊపేసేలా ఎంతో పవర్‌ఫుల్‌గా డిజైన్ చేశారట. ఈ పాత్రకు ఎవరైనా పెద్ద స్టార్ హీరో అయితేనే న్యాయం జరుగుతుందని భావించిన చిత్ర బృందం, జూనియర్ ఎన్టీఆర్ పేరును పరిశీలిస్తున్నట్లు ఇండస్ట్రీ టాక్. ఎన్టీఆర్ గతంలో నిజ జీవితంలో కూడా పలుమార్లు అయ్యప్ప దీక్షను ఎంతో నిష్ఠతో తీసుకున్నారు. ఆయన గంభీరమైన వాయిస్, నటనలోని దైవిక తీక్షణత ఈ పాత్రకు నూటికి నూరు పాళ్ళు సరిపోతాయని దర్శకుడు భావిస్తున్నట్లు సమాచారం. రవితేజ , జూనియర్ ఎన్టీఆర్ మధ్య రియల్ లైఫ్‌లో ఎంతో మంచి స్నేహబంధం ఉంది. ఒకవేళ ఈ వార్త కనుక నిజమైతే, వీరిద్దరి కాంబినేషన్‌ను ఒకే స్క్రీన్‌పై చూడటం అభిమానులకు పూనకాలు తెప్పించే విషయమే అవుతుంది. ముఖ్యంగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థతో ఎన్టీఆర్‌కు ఉన్న సాన్నిహిత్యం కారణంగా ఈ క్యామియో రోల్ నిజమయ్యే అవకాశాలు ఉన్నాయంటూ నెటిజన్లు లెక్కలు వేస్తున్నారు. ఈ క్రేజీ కాంబినేషన్, 'అయ్యప్ప' పాత్రపై చిత్ర యూనిట్ గానీ, లేదా జూనియర్ ఎన్టీఆర్ టీమ్ గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇది కేవలం చర్చల దశలోనే ఉందా లేదా కేవలం పుకారు మాత్రమేనా అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.



# జస్ట్ వావ్.. 'పెద్ది' ట్రైలర్‌పై మెగాస్టార్ చిరంజీవి ప్రశంసలు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది' (గ్రావసంఐ). ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. కాగా, ఈ చిత్రం మే 18న విడుదల కాబోతున్న ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి ముందే వీక్షించారు. ట్రైలర్ చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, చిత్ర యూనిట్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ట్రైలర్ గురించి చిరంజీవి ట్వీట్ చేస్తూ.. ఇప్పుడే పెద్ది ట్రైలర్ చూశాను, జస్ట్ వావ్ అంతే! 3 నిమిషాల పాటు సాగిన ఈ ట్రైలర్ ప్యూర్ పవర్ ప్యాక్డ్‌గా ఉంది. చరణ్, బుచ్చిబాబు, రెహమాన్.. ఇలా ఒక్కొక్కరు తమ బెస్ట్ అవుట్‌పుట్ ఇచ్చారు. అందరూ కలిసి బాక్సాఫీస్‌ను రఫ్ఫాడించేశారు. ఈ సినిమా గురించి మనం ఎంత ఊహించుకున్నా, ఈ ట్రైలర్ దాన్ని మించి ఉంటుంది. ఇందులో ఎమోషన్, ఎలివేషన్, మ్యాడ్నెస్ అన్నీ నెక్స్ట్ లెవెల్‌లో ఉన్నాయి అని చిరు కొనియాడారు. ఎప్పటికప్పుడు తన సినిమాలకు లేదా చరణ్ సినిమాలకు సంబంధించిన ఆసక్తికర విషయాలను లీక్ చేస్తూ అభిమానులను అలరించే చిరంజీవి, ఈసారి కూడా తన అలవాటును రిపీట్ చేశారు. "చాలా రోజులయ్యింది మీకు 'చిరు లీక్స్' ఇచ్చి" అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తూ, పెద్ది ట్రైలర్‌లోని ఒక పవర్‌ఫుల్ డైలాగ్‌ను ఆయన లీక్ చేశారు. "మీరందరూ నేను ఆడానని అనుకుంటున్నారు... నేను పోరాడాను సారు.. అంటూ ట్రైలర్‌లోని ఈ డైలాగ్ ఎంతో అద్భుతంగా ఉందంటూ మెగాస్టార్ ప్రశంసించారు. ఈ క్రమంలోనే దర్శకుడు బుచ్చిబాబుకు క్షమాపణలు చెబుతూ.. "సారీ బుచ్చిబాబు.. ట్రైలర్ చూశాక కంట్రోల్ తప్పి లీక్ చేయాల్సి వచ్చింది" అంటూ చిరంజీవి చమత్కరించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం యొక్క ట్రైలర్ మే 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. మెగాస్టార్ స్వయంగా ఇచ్చిన ఈ రివ్యూతో మెగా అభిమానుల్లో, సినీ ప్రేక్షకుల్లో 'పెద్ది' ట్రైలర్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com